మా కలం.. మీ గళం..

# మన గళం

దిన పత్రిక

RNI : APTEL/ 2017/74310

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 128 | మంగళవారం | 28 - 10 - 2025 | పేజీలు: 8 | వెల: 4

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



3లో..


## ‘మొంథా’ తుపాను బాధితులకు

# తక్షణ సహాయం

- రూ.3 వేలు, 25 కిలోల బియ్యం పంపిణీకి సీఎం చంద్రబాబు ఆదేశాలు
- తుపానుపై ఉన్నత స్థాయి సమీక్ష
- పునరావాస కేంద్రాలకు తక్షణ ఆర్థిక సహాయం
- వైద్య సేవలు, మౌలిక వసతుల ఏర్పాటు







మన గళం, అమరావతి, అక్టోబర్ 27: రాష్ట్రం వైపు వేగంగా దూసుకొస్తున్న ‘మొంథా’ తుపాను నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికార యంత్రాం గాన్ని యుద్ధప్రాతిపదికన అప్రమత్తం చేశారు. తుపాను సన్నద్ధత, సహాయక చర్యల అమలుపై ఆయన జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో టెలికాన్ఫరెన్స్ ద్వారా అత్యవసర సమీక్ష నిర్వహించారు. ఈ సహాయక చర్యలు భవిష్యత్‌కు ఆదర్శంగా నిలవాలని, ప్రజలకు అండగా నిలవడంలో ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమీక్ష సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తుపాను బాధితుల కోసం కీలక ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. తుపాను కారణంగా ఏర్పాటు చేయబడిన పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందుతున్న ప్రతి బాధితుల కుటుంబానికి తక్షణ సాయంగా రూ.3,000 నగదు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ ఆర్థిక సహాయం బాధితులకు తక్షణ అవసరాలను తీర్చడానికి ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. నగదు సహాయంతో పాటు, బాధితుల ఆహార అవసరాలను దృష్టిలో ఉంచుకుని సీఎం మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. పునరావాస కేంద్రాలలో ఉన్న ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యంతో పాటు, అవసరమైన ఇతర నిత్యావసర సరుకులను ఎలాంటి జాప్యం 2 లో..

## రక్షణ రంగంలో

# స్వావలంబనే కీలకం



- 30,000 కోట్ల ఎగుమతి లక్ష్యం

మన గళం, న్యూఢిల్లీ, అక్టోబర్ 27: కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ సోమవారం న్యూఢిల్లీలో జరిగిన సొసైటీ ఆఫ్ ఇండియన్ డిఫెన్స్ మాన్యుఫ్యాక్చరర్స్ వార్షిక సదస్సులో ప్రసంగించారు. ‘రక్షణ రంగంలో స్వావలంబన: స్వదేశీ పరిశ్రమ ద్వారా జాతీయ భద్రతను బలోపేతం చేయడం’ అనే నేపథ్యంతో ఈ కార్యక్రమం జరిగింది. ప్రైవేట్ రంగానికి పిలుపు: రక్షణ రంగంలో ఎదురవుతున్న సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి స్వావలంబనే ఏకైక మార్గం అని 2 లో..



## ‘డిజిటల్ అరెస్ట్’ మోసాలపై

# సుప్రీం సీరియస్

- దర్యాప్తు సీబీఐకి బదిలీ అయ్యే అవకాశం
- సుమోటో విచారణ: రాష్ట్రాలకు నోటీసులు

మన గళం, న్యూఢిల్లీ, అక్టోబర్ 27: దేశవ్యాప్తంగా అమాయక పౌరులను టార్గెట్ చేస్తూ పెరిగిపోతున్న ‘డిజిటల్ అరెస్ట్’ మోసాలపై భారత సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. పోలీసులు లేదా న్యాయాధికారులమని చెప్పుకుంటూ నకిలీ కోర్టు పత్రాలతో ప్రజలను బెదిరించి, డబ్బులు వసూలు చేస్తున్న ఈ కుంభకోణాల కేసును అత్యున్నత న్యాయస్థానం సుమోటోగా విచారణకు స్వీకరించింది. సోమవారం విచారణ చేపట్టిన జస్టిస్ 2 లో..

## డీఎన్‌ఏ పరీక్షల అనంతరం

# 20 మృతదేహాల గుర్తింపు



మన గళం, కర్నూలు, అక్టోబర్ 27: కర్నూలు జిల్లాలోని చిన్న టేకూరు శివారు 44వ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో అగ్నికి ఆహుతై మరణించిన 20 మంది మృతదేహాల గుర్తింపు ప్రక్రియ పూర్తయింది. ఈ ప్రమా దంలో మృతదేహాలు గుర్తుపట్టలేని విధంగా కాలిపోవడంతో, వాటి మాంసపు ముద్దలను, బాధిత కుటుంబ సభ్యుల రక్త నమూనా లను సేకరించి డీఎన్‌ఏ పరీక్షలు నిర్వహించారు. డీఎన్‌ఏ పరీక్షల అనంతరం మృతదేహాలను ఆదివారం వారివారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. అనంతరం మృతదేహాలను అంబులెన్స్‌లలో వారి స్వస్థలాలకు తరలించారు. ఈ ప్రమాదంలో మరణించిన 20 మందిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన వారు ఆరుగురు ఉన్నారు.

**- మృతుల్లో తెలంగాణకు చెందిన బాధితులు:**

చందన మంగ, తండ్రి శ్రీవలీబ్‌గౌడ్ మంగ, శ్రీనివాసనగర్, హెచ్‌ఎంటీ రోడ్, హైదరాబాద్.

సంధ్యారాణి, హెచ్‌ఎంటీ రోడ్, హైదరాబాద్.

2 లో..

## ఈ సమయంలో ఇటువంటి

# ప్రచారాలా?



- ‘మొంథా’ తుపానుపై అసత్య ప్రచారాలపై పవన్ కల్యాణ్ ఫైర్

మన గళం, అమరావతి, అక్టోబర్ 27: ఆంధ్రప్రదేశ్‌ను ‘మొంథా’ తుపాను సమీపిస్తున్న వేళ, సోషల్ మీడియాలో వ్యాపిస్తున్న అసత్య ప్రచారాలపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విపత్తు సమయంలో ప్రజలను భయాం దోళనలకు గురిచేసేలా తప్పుడు సమాచారం వ్యాప్తి చేయవద్దని ఆయన హెచ్చరించారు. తుపాను కారణంగా కాకినాడ పరిసర ప్రాంతాల్లో ఇప్పటికే తీవ్ర ప్రభావం ఉందంటూ కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని పవన్ కల్యాణ్ 2 లో..

## భారత్-చైనా విమాన సేవలు

# పునఃప్రారంభం

- గ్వాంగ్జౌలో ఇండిగో విమానానికి ఘనస్వాగతం





మన గళం, న్యూ ఢిల్లీ, అక్టోబర్ 27 : ఐదేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్, చైనా మధ్య విమాన సేవలు తిరిగి ప్రారంభమయ్యాయి. గాల్వాన్ లోయ వద్ద ఉద్రిక్తతల కారణంగా నిలిచిపోయిన ఈ సేవలను పునరుద్ధరిస్తూ, ఇండిగో ఎయిర్‌లైన్స్ కోల్‌కతా-గ్వాంగ్జౌ మధ్య విమానాన్ని నడిపింది. ఈ క్రమంలో, చైనాలోని గ్వాంగ్జౌలో ల్యాండ్ అయిన ఇండిగో విమానంలోని ప్రయాణికులకు చైనా సోమవారం ఘన స్వాగతం పలికింది. ఈ విమాన సేవలు పునఃప్రారంభం కావడాన్ని భారతదేశంలోని చైనా రాయబార కార్యాలయ ప్రతినిధి యు జింగ్ స్వాగతించారు. “అక్టోబర్ 27న ఉదయం, ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానం చైనాలోని గ్వాంగ్జౌకు సురక్షితంగా చేరుకుంది. హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నాం,” అని 2 లో..

## ఫేక్ ప్రచారానికి వైసీపీ

# దిగజారుడు రాజకీయం





మన గళం, అమరావతి, అక్టోబర్ 27: రోడ్ల పరిస్థితికి సంబంధించి సోషల్ మీడియాలో జరుగుతున్న ఫేక్ ప్రచారాలపై ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ 2 లో..



## నకిలీ మద్యం మాఫియా

# చంద్రబాబు మనుషులదే

మన గళం, అమరావతి, అక్టోబర్ 27: నకిలీ మద్యం తయారీ, సరఫరా వెనుక టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మనుషులు, మాఫియా హస్తం ఉందని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరె శ్యామల సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో నకిలీ మద్యం 2 లో..

## రైల్వే ప్రాజెక్టులపై సీఎం

# స్పెషల్ ఫోకస్

- పురోగతిపై సమీక్ష, అధికారులకు కీలక సూచనలు



మన గళం, అమరావతి, అక్టోబర్ 27: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని రైల్వే ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందు 2 లో..

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక



## రక్షణ రంగంలో స్వావలంబనే కీలకం




రాజ్‌నాథ్ సింగ్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. దేశీయ రక్షణ పరిశ్రమ, ముఖ్యంగా ప్రైవేట్ రంగాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, కేవలం పూర్తి వ్యవస్థల తయారీపై మాత్రమే కాకుండా, వ్యక్తిగత ఉప-వ్యవస్థలు మరియు విడి భాగాల ఉత్పత్తిపై దృష్టి సారించాలని కోరారు. అలాగే, నిర్వహణ మరియు సరఫరా గొలుసులలో ఆధిపత్యం సాధించాలని ఆయన సూచించారు. ఎగుమతుల లక్ష్యం: మోదీ ప్రభుత్వం 'మేడ్ ఇన్ ఇండియా, మేడ్ ఫర్ ది వరల్డ్' (భారత్‌లో తయారీ, ప్రపంచం కోసం తయారీ) లక్ష్యంతో ఒక నిజమైన ఉత్పాదక స్థావరాన్ని ఏర్పాటు చేస్తోందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ప్రస్తుతం దేశం రక్షణ ఎగుమతుల్లో గణనీయమైన పురోగతి సాధిస్తోందని పేర్కొంటూ, మార్చి 2026 నాటికి ఈ ఎగుమతులను ?30,000 కోట్లకు చేర్చడానికి భారత్ సిద్ధంగా ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఈ లక్ష్య సాధనకు గాను, దేశీయ పరిశ్రమ అత్యాధునిక సాంకేతికతలతో కూడిన ఉత్పత్తులను పెద్దఎత్తున తయారు చేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కిచెప్పారు.

## 'డిజిటల్ అరెస్ట్' మోసాలపై సుప్రీం సీరియస్

సూర్యకాంత్ మరియు జస్టిస్ జాయ్ మాల్య బాగ్చీలతో కూడిన ధర్మాసనం దేశంలోని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులు జారీ చేసింది. ఈ మోసాలపై దేశవ్యాప్తంగా దర్యాప్తులో ఏకరూపత ఉండేలా చూసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ విచారణలో భాగంగా, 'డిజిటల్ అరెస్ట్' మోసాలకు సంబంధించి తమ పరిధిలో నమోదైన ప్రథమ సమాచార నివేదికల (ఎఫ్ఐఆర్) వివరాలను అందించాలని సుప్రీంకోర్టు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. విచారణ సందర్భంగా, హర్యానా ప్రభుత్వం స్పందిస్తూ... అంబాలా సైబర్ క్రైమ్ బ్రాంచ్‌లో రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని, దర్యాప్తును సీబీఐకి బదిలీ చేయడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని కోర్టుకు తెలియజేసింది. సంబంధిత ఇతర ఎఫ్ఐఆర్‌ల వివరాలు సమర్పించేందుకు హర్యానా ప్రభుత్వం కోరిన వారం రోజుల సమయాన్ని ధర్మాసనం అనుమతించింది. ఈ 'డిజిటల్ అరెస్ట్' మోసాలు కేవలం దేశవ్యాప్తంగానే కాకుండా, దేశ సరిహద్దులు దాటి కూడా జరుగుతున్నాయని ధర్మాసనం అభిప్రాయపడింది. అందుకే ఇది దేశవ్యాప్త కుంభకోణంగా పరిగణించి, ఈ కేసుల దర్యాప్తును కేంద్ర దర్యాప్తు సంస్థ లిలి(సీబీఐ)లిలికి అప్పగించేందుకు మొగ్గు చూపుతున్నట్లు సూచించింది. కేంద్ర ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, ఇలాంటి అనేక కేసులను సీబీఐ ఇప్పటికే దర్యాప్తు చేస్తోందని, కేంద్ర హోం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని సైబర్ క్రైమ్ విభాగం సాంకేతిక సహకారం అందిస్తోందని ధర్మాసనానికి వివరించారు.

**– విదేశీ ముఠాల ప్రమేయం**

కేంద్రం తరపున వాదనలు వినిపించిన అటార్నీ జనరల్ ఆర్. వెంకటరమణి, ఈ మోసాల వెనుక ఉన్న మనీలాండరింగ్ ముఠాలు విదేశాల నుంచి పనిచేస్తున్నాయని కీలక విషయాన్ని వెల్లడించారు. ఈ నేరగాళ్ల నెట్‌వర్క్ ప్రధానంగా భారత్ వెలుపల, ముఖ్యంగా మయన్మార్ మరియు థాయ్‌లాండ్ వంటి దేశాల నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని ఆయన వివరించారు. ఈ అంతర్జాతీయ కోణాన్ని దృష్టిలో ఉంచుకుని, సమగ్ర దర్యాప్తు కోసం సీబీఐ జోక్యం అవసరం అని కోర్టు భావించడానికి ఇది మరింత బలం చేకూర్చింది.

**– తదుపరి విచారణ వివరాలు**

సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం, అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలు తమ పరిధిలో నమోదైన 'డిజిటల్ అరెస్ట్' సంబంధిత ఎఫ్ఐఆర్‌ల వివరాలను రికార్డుల రూపంలో కోర్టుకు అందించాల్సి ఉంటుంది. ప్రస్తుతానికి అధికారికంగా కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయాల్సిన అవసరం లేదని ధర్మాసనం స్పష్టం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు తమ నివేదికలు సమర్పించిన తర్వాత, దేశవ్యాప్త కుంభకోణంగా దీనిని పరిగణించి, దర్యాప్తును సీబీఐకి బదిలీ చేయడంపై తదుపరి విచారణ జరగనుంది.

## భారత్-చైనా విమాన సేవలు పునఃప్రారంభం

ఆయన 'ఎక్స్' (గతంలో ట్విట్టర్) వేదికగా పోస్టు చేశారు.

కోల్‌కతాలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి నిన్న అర్ధరాత్రి తర్వాత ఈ మొదటి విమానం గాంగ్జౌకు బయలుదేరింది. నవంబర్ 11వ తేదీ నుంచి కోల్‌కతా-గ్వాంగ్జౌ మార్గంలో విమాన సర్వీసులను ప్రతిరోజూ నడుపుతామని ఇండిగో ప్రకటించింది. షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశం సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ సమావేశమైన సమయంలోనే రెండు దేశాల మధ్య విమాన సర్వీసులను తిరిగి ప్రారంభించాలని నిర్ణయించడం జరిగింది. ఆ నిర్ణయానికి అనుగుణంగానే ప్రస్తుతం ఈ విమాన సేవలు పునఃప్రారంభమయ్యాయి.

## 'మొంథా' తుపాను బాధితులకు తక్షణ సహాయం

లేకుండా వెంటనే పంపిణీ చేయాలని ఆయన సూచించారు. సరుకుల పంపిణీలో ఎక్కడా అవకతవకలు జరగకుండా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

**– వైద్య సేవలు, మౌలిక వసతుల ఏర్పాటు**

పునరావాస కేంద్రాల్లో వసతితో పాటు, వైద్య సేవలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ కేంద్రాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, అత్యవసర వైద్య శిబిరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాల్లో అత్యవసర వైద్య సేవలు అందించే సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, బాధితులకు తక్షణ వైద్య సహాయం అందేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**– భవిష్యత్తుకు ఆదర్శంగా నిలవాలి: సీఎం ఆకాంక్ష**

ప్రస్తుతం మనం చేపడుతున్న సహాయక చర్యలు భవిష్యత్తులో రాబోయే ఇతర తుపానులను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఒక లిలి'రోల్ మోడల్'లిలిగా నిలవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అధికారులు ఎక్కడా ఎలాంటి చిన్న పొరపాట్లకు కూడా తావు ఇవ్వకుండా, పూర్తి సమన్వయంతో పనిచేసి, ప్రజల ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించడంలో శాయశక్తులా కృషి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

## ఈ సమయంలో ఇటువంటి ప్రచారాలా?

పేర్కొన్నారు. అయితే, ఈ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని, ప్రస్తుతం కాకినాడలో వాతావరణం ప్రశాంతంగానే ఉందని ఆయన స్పష్టం చేశారు. రేపు రాత్రి ఈ తుపాను రాష్ట్ర తీరాన్ని దాటనుందన్న నేపథ్యంలో ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు. తుపాను పరిస్థితిపై వాస్తవ సమాచారం కోసం ప్రజలు ఆందోళన చెందవద్దని, కేవలం అధికారిక సమాచారంపైనే ఆధారపడాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. కాకినాడ జిల్లా కలెక్టర్, కాకినాడ పోలీసుల అధికారిక సోషల్ మీడియా ఖాతాలను అనుసరించాలని, ఆయా ఖాతాల ద్వారా వెలువడే సూచనలను మాత్రమే పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. విపత్కర సమయాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తప్పుడు వదంతులను వ్యాప్తి చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేయవద్దని పవన్ కల్యాణ్ హితవు పలికారు. ప్రజలందరూ విపత్తు సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అధికారులు ఇచ్చే ఆదేశాలను పాటించాలని ఆయన పిలుపునిచ్చారు.

## డీఎన్ఏ పరీక్షల అనంతరం 20 మృతదేహాల గుర్తింపు

మేఘనాథ్, శ్రీనివాసనగర్, కోదాడ.

అనూష, వస్త కొండూర్, గుండాల మండలం, నల్లగొండ జిల్లా.

బొంత ఆదిశేషగిరిరావు, సాయి దత్తా ఎన్‌క్లేవ్, హైదర్‌గూడ, రంగారెడ్డి జిల్లా.

కీనుగ దీపక్ అంబదాల, రాయగఢ్.

మద్యం మత్తులో బైక్ ప్రమాదం:

ఇదిలా ఉండగా, కర్నూలు జిల్లా లెందకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో చిన్న టేకూరు వద్ద జరిగిన మరో బైక్ ప్రమాదానికి సంబంధించిన వివరాలను ఎస్పీ కార్యాలయం వెల్లడించింది. ఈ ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి శివశంకర్ మద్యం మత్తులో ఉండి బైక్ నడుపుతూ ప్రమాదానికి గురైనట్లు ఆర్ఎఫ్ఎస్ఎల్ నివేదిక ద్వారా తేలిందని, మృతుడి విస్సెరా నమూనాలో మద్యం ఆనవాళ్లు ఉన్నట్లు నిర్ధారించారని ప్రకటనలో తెలిపారు.

## ఫేక్ ప్రచారానికి వైసీపీ దిగజారుడు రాజకీయం

తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైసీపీ నాయకులను 'హ్యాబిచ్యువల్ అఫెండర్స్' (పదేపదే నేరాలకు పాల్పడేవారు)గా అభివర్ణించిన లోకేశ్, మరోసారి ఫేక్ ప్రచారానికి దిగారని విమర్శించారు. ఏపీలో రోడ్ల పరిస్థితి అంటూ వేరే రాష్ట్రానికి చెందిన పాత ఫోటోలతో అసత్య ప్రచారం చేయడం వైసీపీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. వైసీపీ పేటీఎం బ్యాచ్ తప్పుడు ప్రచారానికి ఉపయోగించిన ఫోటోకు సంబంధించిన వాస్తవాలను లోకేశ్ వెల్లడించారు. రోడ్డుపై నడుస్తున్న ఓ స్కూల్ బాలికపై బురద పడినట్లు ఉన్న ఆ ఫోటో వాస్తవానికి గుజరాత్ రాష్ట్రానికి చెందినదని తెలిపారు. పాఠశాలలు ఉన్న ప్రాంతాల్లో సురక్షిత డ్రైవింగ్‌పై ప్రజలను చైతన్యపరిచేందుకు గుజరాత్‌కు చెందిన ఓ ఐఏఎస్ అధికారి 2022లో ఈ పోస్టు చేశారని, దాన్ని తీసుకువచ్చి ఏపీకి ఆపాదించారని ఆయన వివరించారు.

**– నిన్న గురుకుల పాఠశాల.. నేడు రోడ్లు**

ఇలాంటి అసత్య ప్రచారాలు గతంలో కూడా జరిగాయని లోకేశ్ గుర్తు చేశారు. నిన్న గురుకుల పాఠశాలకు సంబంధించిన ప్రచారంలోనూ ఇలాంటి తప్పుడు సమాచారమే ఇచ్చారని, నేడు రోడ్ల పరిస్థితి పేరుతో మరోసారి తప్పుడు ప్రచారం చేశారని ఆయన విమర్శించారు. ఇలాంటి దుష్ప్రచారాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**– కఠిన చర్యలు తప్పవు: మంత్రి హెచ్చరిక**

తప్పుడు ప్రచారం ద్వారా ప్రజలను, ప్రభుత్వాన్ని తప్పుదోవ పట్టిస్తున్న వైసీపీ పేటీఎం బ్యాచ్‌పై కఠిన చర్యలు తప్పవని మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. విపత్కర పరిస్థితుల్లో కూడా రాజకీయ లబ్ధి కోసం అబద్ధాలను ప్రచారం చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.




## రైల్వే ప్రాజెక్టులపై సీఎం చంద్రబాబు స్పెషల్ ఫోకస్



లో భాగంగా, ఏపీ సచివాలయంలో సంబంధిత అధికారులతో సోమవారం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి, రైల్వే ప్రాజెక్టుల పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అధికారులకు ముఖ్యమంత్రి కీలక సూచనలు చేశారు. ఈ సమీక్షా సమావేశానికి మంత్రి బీసీ జనార్దన రెడ్డి, రైల్వే శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, దక్షిణ మధ్య రైల్వే జీఎం సంజయ్ శ్రీవాస్తవ, తూర్పు, దక్షిణ కోస్తా రైల్వే అధికారులు హాజరయ్యారు. ఏపీలో రైల్వే ప్రాజెక్టులకు సంబంధించి తక్షణం చేపట్టాల్సిన చర్యలు, అలాగే రైల్వే శాఖ దృష్టికి తీసుకెళ్లాల్సిన అంశాలపై ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రధానంగా చర్చించారు. ముఖ్యంగా, నడికుడి – శ్రీకాళహస్తి, గుంటూరు – గుంతకల్, గుణదల, ముస్తాబాద్ బైపాస్, రాయదుర్గ్ – తుముకూరు మధ్య రైల్వేలైన్ ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షలో వివరంగా చర్చించారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో రూ.33,630 కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల పనులు పురోగతిలో ఉన్నాయని, వాటిని వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్రంలో కొత్త రైల్వేలైన్లు, అమృత్ భారత్ స్టేషన్ల అభివృద్ధి, రైల్వే ఓవర్, అండర్ బ్రిడ్జిల నిర్మాణాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రైల్వేశాఖకు ప్రతిపాదనలు పంపించిందని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## నకిలీ మద్యం మాఫియా చంద్రబాబు మనుషులదే

సరఫరా కళ్ల ముందు కనిపిస్తున్నా ఎవరూ నోరు తెరిచి మాట్లాడటం లేదని ఆమె తీవ్రంగా విమర్శించారు.

**– నకిలీ ఫ్యాక్టరీలు, బెల్ట్ షాపులు చంద్రబాబు మనుషులవే**

"నకిలీ మద్యం ఫ్యాక్టరీలు నడిపేది చంద్రబాబు మనుషులే. ప్రైవేట్ లిక్కర్ షాపులకు, బెల్ట్ షాపులకు ఈ నకిలీ మద్యాన్ని సరఫరా చేస్తూ, మాఫియాలో భాగమైనది కూడా చంద్రబాబు మనుషులే. కానీ, ఈ అక్రమాలు ఎప్పుడైనా బయటపడితే, దొరికితే మాత్రం తమకు ఏమీ సంబంధం లేదన్నట్టుగా పక్క పార్టీల వారిపై నెట్టి పారేస్తారు" అని ఆరె శ్యామల ఆరోపించారు.

**– బైకర్ మృతికి పరోక్షంగా ప్రభుత్వమే కారణం**

కర్నూలు జిల్లాలో బైక్ ప్రమాదంలో మరణించిన శివశంకర్ మృతిని ప్రస్తావిస్తూ, ఆ సమయంలో అతనికి మద్యం అందుబాటులో ఉండకపోయి ఉంటే ఈ విషాదం రాష్ట్రంలో ఉండేది కాదని ఆమె అన్నారు. ఈ తరహా విషాద సంఘటనలకు రాష్ట్రంలో జరుగుతున్న నకిలీ మద్యం సరఫరా పరోక్షంగా కారణమవుతోందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ అక్రమ మద్యం మాఫియాపై రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.



## అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి



మనగళం, కర్నూలు సిటీ : క్రీడాకారులు అంది వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ డ్రాగన్ బోట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మంచికంటి అవినాష్ శెట్టి అన్నారు. ఆదివారం గార్గేయపురం సిటీ ఫారెస్ట్ వద్ద ఉన్న నగర వనం చెరువులో రాష్ట్ర స్థాయి సీనియర్ స్త్రీ పురుషుల,అండర్ బి23 బాల బాలికల విభాగంలో ఎంపిక పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా అవినాష్ శెట్టి మాట్లాడుతూ ఎంపిక పోటీలలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన క్రీడాకారులు డ్రాగన్ బోట్ ఇండియా అండ్ ట్రెడిషనల్ స్పోర్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 24 నుంచి 27 వరకు మహారాష్ట్ర రాష్ట్రంలోని నాందేడ్ లో జరగబోయే 12 వ జాతీయ స్థాయి డ్రాగన్ బోట్ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ జట్టు తరఫున పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా యోగా సంఘం కార్యదర్శి మునిస్వామి, డిఎస్ ఏ వాటర్ స్పోర్ట్స్ శిక్షకుడు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ వైద్య సేవలు కొనసాగించాలి



మనగళం, కర్నూలు సిటీ : ఆరోగ్యశ్రీ వైద్య సేవలు కొనసాగించాలని డిమాండ్ చేస్తూ సోమవారం డీఆర్ఓ వెంకట నారాయణమ్మ కు సీపీఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. సీపీఐ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి, నగర సహాయ కార్యదర్శిలు శ్రీనివాసరావు, మహేష్, నగర కార్యవర్గ సభ్యులు భద్ర కుమార్ అన్వర్ బాషా, నల్లన్న, నగర నాయకులు రాముడు సుంకన్న తదితరులు డీఆర్వోకు సమస్యలను వివరించారు. గత 14 రోజులుగా పేదలకు అందాల్సినటువంటి ప్రైవేటు హాస్పిటల్ వైద్యం అందడం లేదని, తక్షణమే ఆరోగ్యశ్రీ వైద్య సేవలు అందేటట్లు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆరోగ్యశ్రీ సేవలకు సంబంధించి ఇప్పటికే కలెక్టర్ డాక్టర్ సిరి కమిటీని ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నారని, ఆరోగ్య శ్రీ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నామని డీఆర్వో వివరించారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన బైరెడ్డి

మనగళం, కర్నూలు సిటీ : నంద్యాల జిల్లాలోని బాధితులకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫారసులతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి రూ. 4,26,627లక్షల చెక్కులను మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకులు బైరెడ్డి రాజశేఖరరెడ్డి బాధితులకు సోమవారం నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కార్యాలయంలో పంపిణీ చేశారు. నందికొట్కూరు పట్టణం మారుతీ నగర్ బి. రాజేష్ కు రూ. 20,227వేలు, కొత్తపల్లి మండలం శివపురం గ్రామానికి చెందిన బోయ జయంతికి రూ. 43,734 వేలు, మిడ్తూరు గ్రామానికి చెందిన టి. వేధవతమ్మకు రూ. 81,000 వేలు, ఓర్వకల్లు మండలం శకునాల గ్రామానికి చెందిన రాజశేఖరరెడ్డి కి రూ. 1,00,597 లక్షలు, కొత్తపల్లి మండలం ముసలిమడుగు గ్రామానికి చెందిన బోయ అరుణ కు రూ. 1,17,00 లక్షలు, ప్రకాష్ నగర్ కు చెందిన జే. లక్ష్మణ్ కు రూ. 63,368 వేలు చొప్పున మొత్తం రూ. 4,26,627 లక్షల చెక్కులు బాధితులకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులకు సీఎం




రిలీఫ్ ఫండ్ ఎంతో అండగా నిలుస్తుందని, ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి సిఫారసులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే పరిగణలోకి తీసుకొని నిధులు విడుదల చేయడం సంతోషకరం అన్నారు. బాధితులు కూడా సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

- మొంథా తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉండొచ్చు - జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి
- వరద ప్రభావిత జిల్లాలకు మ్యాన్ పవర్, మెటీరియల్ పంపేందుకు సిద్ధంగా ఉండాలి

మనగళం, కర్నూలు: వరద ప్రభావిత జిల్లాలకు అవసరమైన మ్యాన్ పవర్, మెటీరియల్ పంపేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లా తో పాటు నెల్లూరు, తిరుపతి జిల్లాలకు అవసరమైనపుడు వివిధ శాఖలకు సంబంధించి మెన్, మెటీరియల్ ను పంపించేందుకు తీసుకుంటున్న చర్యలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొంథా తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో ఈరోజు ఒక మోస్తరుగా, రేపు, ఎల్లుండి భారీగా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాలో అవసరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వరద ప్రభావిత జిల్లాలైన నెల్లూరు, తిరుపతి జిల్లాలకు అవసరమైన సమయంలో మెన్, మెటీరియల్ పంపేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ విద్యుత్ శాఖ, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ ఎస్ఈ లను ఆదేశించారు. విద్యుత్ శాఖ కు సంబంధించి పోల్స్, మ్యాన్ పవర్, ఎలక్ట్రిక్ మెటీరియల్ పంపేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ విద్యుత్ శాఖ ఎస్ఈ ని ఆదేశించారు. ప్రతి మండలంలో ఏఈ ను ప్లేస్ చేయడంతో పాటు అవసరమైన కాంట్రాక్టర్ ను మ్యాపింగ్ చేసి పెట్టాలని కలెక్టర్ ఆర్ అండ్ బి ఎస్ఈ ని ఆదేశించారు. 2, 3 మండలాలకు పవర్ సాస్, కాంట్రాక్టర్ లను కూడా మ్యాప్ చేసి సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. బ్రిడ్జి ల వద్ద కూడా సిబ్బంది తో పాటు వెంటనే మరమ్మతులు చేసేందుకు కాంట్రాక్టర్ లను కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ట్రాక్టర్ లతో పాటు డీజిల్ ఎక్కువ మోతాదులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిపిఓ ను ఆదేశించారు. వరద ప్రభావిత జిల్లాలైన నెల్లూరు, తిరుపతి జిల్లాలకు నిత్యావసర సరుకులు, బిస్కెట్, బ్రెడ్, కూరగాయలు, పాలు, గుడ్లు, పశువులకు పశుగ్రాసం, దాణాను ట్రాన్స్పోర్ట్ చేసేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలని, అదే విధంగా ట్రాన్స్పోర్ట్ చేసేందుకు వాహనాల కోసం డిటిసి తో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ డి ఎస్ వో, హార్టికల్చర్, పశు సంవర్ధక శాఖల అధికారులను ఆదేశించారు. అలాగే నెల్లూరు, తిరుపతి జిల్లాల అధికారులతో కూడా మాట్లాడాలన్నారు...అత్యవసర మందులను మెడిసిన్ ట్రాన్స్పోర్ట్ చేసేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ డి ఎం హెచ్ ఓ ను ఆదేశించారు. అవసరమైన సమయంలో తాగునీటి ని సరఫరా చేసేందుకు నీటి



ప్యాకెట్ లు సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ ని ఆదేశించారు. జిల్లాలో వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల, కళాశాలల భవనాలు శిథిలావస్థకు చేరినట్లైతే వెంటనే ఖాళీ చేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఎలాంటి ఆస్తి,ప్రాణ నష్టం జరుగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని, నిరంతరం పరిస్థితిని సమీక్షిస్తూ ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డీఆర్వో సి.వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడీ చిరంజీవి, ఆర్ అండ్ బి ఎస్ ఈ మహేశ్వర్ రెడ్డి, జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, ఇరిగేషన్ ఎస్ ఈ బాలచంద్రారెడ్డి , హెచ్ ఎన్ ఎస్ ఎస్ ఎస్ఈ పాండురంగయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డీపీఓ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలును సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దుదాం





- జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

మనగళం, కర్నూలు సిటీ : నవోదయం 2.0 ద్వారా కర్నూలును సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నవోదయం 2.0 లో భాగంగా కర్నూలు, బంగారు పేట కు చెందిన నాటు సారా తయారీని మానుకున్న కుటుంబాలకు ప్రత్యామ్నాయ జీవనోపాధుల కల్పన లో భాగంగా ఆటోలు, రూ.20 లక్షల రుణాలకు సంబంధించిన మెగా చెక్ ను జిల్లా కలెక్టర్ అందచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కర్నూలు జిల్లాలో మొత్తం 110 నాటు సారా కేంద్రాలను ఎక్సైజ్ శాఖ గుర్తించిందని, వాటిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. నాటు సారా వృత్తిని మానుకున్న కుటుంబాలకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేయించి స్థిరమైన జీవనోపాధి కల్పించడం జరుగుతోందని కలెక్టర్ తెలిపారు. కర్నూలు నగరంలోని బంగారు పేట ప్రాంతంలో నాటు సారా వృత్తిపై ఆధారపడి ఉన్న కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించామని వివరించారు. ఇందులో భాగంగా 10 మంది లబ్ధిదారులకు రూ.20 లక్షల విలువ గల ఆటోలు, చెక్ లను అందచేశామని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలవాలని, గౌరవప్రదమైన జీవనోపాధి దిశగా అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎక్సైజ్ శ్రీదేవి, అసిస్టెంట్ కమిషనర్ హనుమంత రెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సుధీర్ బాబు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామకృష్ణా రెడ్డి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ చంద్రహాస్, మెప్మా పీడీ శ్రీనివాసులు, ఇండియన్ బ్యాంక్ మేనేజర్ శృతి, ఎల్డిఎం రామచంద్రరావు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకోవాలి



మనగళం, కర్నూలు : జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకొని, భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎ. సిరి పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ - పిజిఆర్ఎస్) కార్యక్రమం అనంతరం నైపుణ్యం అభివృద్ధి, శిక్షణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న జాబ్ మేళా పోస్టర్లను జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 14 ప్రైవేటు కంపెనీలలో ఉన్న 750 ఖాళీలను భర్తీ నిమిత్తం శ్రీ సాయి కృష్ణ డిగ్రీ కళాశాల, రామచంద్రనగర్, ఎన్ సీసీ క్యాంటెన్ దగ్గర ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామన్నారు. కర్నూలు లో14 వివిధ రకాల ప్రైవేటు కంపెనీలలో ఉన్న 750 ఖాళీలను భర్తీ కొరకు అక్టోబర్ 30న జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని, ఉ.9:30 గం.ల నుండి సా.4గం.ల వరకు జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందన్నారు. యువతీ, యువకులు 18 సం.ల నుండి 35 సం.ల లోపు ఉండడంతో పాటు పదవ తరగతి నుండి డిగ్రీ, ఐటిఐ, డిప్లొమా,బిటెక్, పిజి చదివిన వారు జాబ్ మేళాలో పాల్గొని ఉపాధి పొందే అవకాశం ఉంటుందన్నారు. జిల్లా ఉపాధి అధికారిణి దీప్తి గారుమాట్లాడుతూ జాబ్ మేళాను యువత పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. జాబ్ మేళాలకు సంబంధించి ఎటువంటి సందేహాలు ఉన్న 9676141731, 7993477317, 8886319997 నంబర్లకు సంప్రదించగలరని తెలిపారు. కార్యక్రమంలో డీఆర్వో వెంకట నారాయణమ్మ, నైపుణ్య అభివృద్ధి శిక్షణా అధికారి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్స్ కాఫీ క్లబ్ ప్రారంభం

మనగళం, కర్నూలు సిటీ : ప్రభుత్వ సర్వజన వైద్యశాల ఓల్డ్ లెక్చరర్ గ్యాలరీలో వైద్యుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన డాక్టర్స్ కాఫీ క్లబ్ ను ఆసుపత్రి సూపరిండెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.చిట్టి నరసమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వైద్యులు, పీజీ వైద్య విద్యార్థులు డాక్టర్స్ కాఫీ క్లబ్ లో ఉపశమనం పొందుతారని, అనుభవాలను చర్చించేందుకు అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. డాక్టర్ చిట్టి నరసమ్మ మాట్లాడుతూ డాక్టర్స్ కాఫీ క్లబ్ వైద్య సిబ్బందిలో సమిష్టి భావనను పెంపొందించి, రోగి సేవలకు మరింత శక్తిని అందిస్తుంది అని తెలిపారు. వైద్యుల కోసం అందమైన వాతావరణంలో కాఫీ క్లబ్ సదుపాయం ఏర్పాటు చేయడంపై ఏపీ జీడీఏ అసోసియేషన్ వైద్యులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కేఎంసీ వైస్ ప్రిన్సిపాల్, డా.సాయి సుధీర్ ఆసుపత్రి ఇంచార్జ్ సీఎస్ఆర్ఎంఓ, డా.వెంకటరమణ, ఏపీ జీడీ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ బ్రహ్మాజీ, డా.నాగేశ్వరరావు, డా.విజయ్ శంకర్, డా.ధమామ్ శ్రీనివాసులు, డా.రామ్



శివనాయక్, డా.రామకృష్ణ నాయక్, డా.మహేశ్వర్ రెడ్డి, డా.ప్రశాంత్, పీజీలు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పించాలి

మనగళం, కర్నూలు కార్పొరేషన్ : కర్నూలు నగర పరిధిలోని 32వ వార్డులో మౌలిక వసతులు కల్పించాలని కోరుతూ సోమవారం మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్ కు సీపీఎం నాయకులు సుధాకరప్ప, బీకే రామకృష్ణ, శ్రీనివాసులు వినతి పత్రం అందజేశారు. 32 వ వార్డులో హంద్రీ నది వెంట ముజఫర్ నగర్ ఐఎంఎల్ డిపో నుండి కల్లూరు హంద్రీ బ్రిడ్జి వరకు మురిగు కాలువ, సీసీ రోడ్లు వేయాలని నాయకులు విన్నవించారు. అలాగే గంగావతి నగర్ లో ఉన్న మహిళల మరుగుదొడ్డి కూలిపోయిందని, మరమ్మతులు చేయించాలని కోరారు. స్మశాన వాటిక పూర్తిగా కంపచెట్లతో నిండి చనిపోయిందని, శవాలను ఎక్కడ దహనం చేయాలో తెలియని పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక
కర్నూల్ న్యూస్
మంగళవారం
28 - 10 - 2025


# ప్రైవేట్ బస్సుల భద్రతకు చర్యలు తీసుకోవాలి

మనగళం, కర్నూలు సిటీ : తెలుగు రాష్ట్రాల్లో కొన్ని ప్రైవేట్ బస్సుల యాజమాన్యాలు వ్యవహరిస్తున్న తీరు వలన అనేకమంది ప్రాణాలు కోల్పోతున్నారని, రోడ్డు భద్రత చర్యలు అవసరమని కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి లేఖ పంపినట్లు జనతా ఫౌండేషన్ వ్యవస్థాపకులు సత్యనారాయణ గుప్త తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ఇటీవల కర్నూలు జిల్లాలో సంభవించిన సంఘటన దురదృష్టకరమని ఆందోళన వ్యక్తం చేశారు. చాలామంది ప్రైవేట్ బస్సు యాజమాన్యాలు ఉత్తర భారత రాష్ట్రాల్లో తక్కువ రుసుముతో రిజిస్ట్రేషన్ చేయించుకుంటూ దక్షిణ భారత రాష్ట్రాల్లో నిబంధనలు పాటించకుండా నడుపుతున్నారని ఆరోపించారు. చాలా బస్సులు నేషనల్ పర్మిట్ పేరుతో నియంత్రణ లేకుండా నడుస్తున్నాయని, రోడ్డు భద్రతా విభాగాల పర్యవేక్షణ బలహీనంగా ఉందని, తృతీయ పక్ష విజిలెన్స్ అవసరం ఉందని ఆయన తెలిపారు. ట్రాన్స్పోర్ట్ శాఖ జారీ చేసిన చలాన్స్ ను చాలామంది ప్రైవేట్ బస్సు యాజమాన్యాలు చెల్లించడం లేదని, ఒక ఇంటి యజమాని తన ఇంటికి విద్యుత్ బిల్లులు సకాలంలో చెల్లించకపోతే విద్యుత్ సరఫరా నిలిపివేస్తారని మరి చలాన్లు సకాలంలో చెల్లించని బస్సులు ఎలా రోడ్డుపైకి వస్తున్నాయని ఆయన ప్రశ్నించారు. చాలామంది డ్రైవర్లు లైసెన్స్ లేకుండా సరైన శిక్షణా లేకుండా ప్రైవేట్ బస్సుల యాజమాన్యాలు నడిపిస్తున్నాయని, ఇది అధిక వేగం వల్ల ప్రమాదాలకు దారితీస్తున్నాయని ఆయన తెలిపారు. పాత బస్సులను అప్డేట్ చేయడం లేదా రిటైర్ చేయడం తప్పనిసరి చేయాలని అని తెలిపారు. కొన్ని ప్రైవేట్ బస్సులు మొబైల్ ఫోన్లో వంటి సరుకును అక్రమంగా తరలిస్తున్నారని ఇది ప్రయాణికుల భద్రతకు విరుద్ధమని అని తెలిపారు. ప్రతి రాష్ట్రంలో నడుస్తున్న ప్రైవేట్ బస్సులు ఆ రాష్ట్రంలోనే నమోదు చేయడం రిజిస్ట్రేషన్ తప్పనిసరి చేయాలని అని తెలిపారు. రోడ్డు భద్రత విభాగాలను బలోపేతం చేసి తృతీయ పక్ష పర్యవేక్షణ వ్యవస్థలో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. డ్రైవర్లకు శిక్షణ మరియు ధ్రువ పత్రం



తప్పనిసరి చేయాలని, వేగం పరిమితులు అమలు చేసి జీపీఎస్, స్పీడ్ మానిటరింగ్ సిస్టం ను తప్పనిసరి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ లేఖలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పంపించడం జరిగింది అన్నారు.

# పోలీసు ఆయుధాలు, సాధనాలపై అవగాహన ఉండాలి

**– జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**







మనగళం, కర్నూలు క్రైం : పోలీసులు విధుల్లో వినియోగించే ఆయుధాలు, సాధనాలపై విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండటం మంచిదని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. పోలీసు అమర వీరుల వారోత్సవాలలో భాగంగా ప్రతి ఏటా అమరవీరుల పోలీసులను స్మరించుకుంటూ నిర్వహించే ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని పరేడ్ మైదానంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని పరిశీలించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్యంగా ప్రజల్లో పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంపొందించడం, పోలీసుల కష్టసాధ్యమైన విధులను వివరించడమే లక్ష్యంగా నిర్వహించామన్నారు. పోలీసులు తమ నిత్య జీవితంలో ఎదుర్కొనే సవాళ్లను, వారు ఉపయోగించే ఆయుధాలను నేరుగా చూడగలిగే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు కల్పించామన్నారు. ప్రతి విభాగం తీరుపై అవగాహన కలిగించడం ద్వారా విద్యార్థుల్లో సమాజ సేవ పట్ల ఆసక్తి పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశామన్నారు. విద్యార్థులకు ఎఆర్ సిబ్బంది ఆయుధాల వివరాలను తెలియజేస్తున్నారన్నారు. ఆయుధాల వినియోగ విధానాలు, ఎలాంటి సందర్భంలో ఎలాంటి ఆయుధం వాడవలసి ఉంటుందో, ఆ ఆయుధం ఎలా పనిచేస్తుందో సిబ్బంది తెలియజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీ కృష్ణమోహన్ , ఆర్ ఐలు పోతలరాజు, జావేద్ , నారాయణ, ఆర్ ఎస్ ఐ లు, పోలీసు సిబ్బంది , కర్నూలు నగరంలోని మాంటిస్సోరి స్కూల్ , శ్రీలక్ష్మీ స్కూల్, శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లై హమాలీల కూలి పెంచాలి

మనగళం, కర్నూలు సిటీ : కర్నూల్ నగరంలోని సివిల్ సప్లై హమాలీ కార్మికుల కూలి పెంచాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో డీఆర్ ఓ వెంకట నారాయణమ్మకు సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ నరసింహులు, జిల్లా నాయకులు సీహెచ్ సాయిబాబా, అబ్దుల్ దేశాయ్, రామకృష్ణ, సివిల్ సప్లైహమాలీ యూనియన్ నాయకులు ఆర్ ఓబులేసు, రాజు, గోవిందు, కోటి, నాగస్వాములు, సల్మాన్రాజు, బజారిలక్ష్మీనారాయణ, శివ చంద్ర వినతి పత్రం అందజేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా క్వింటాలుకు 20 రూపాయలు మాదిరిగా కూలీ రేట్లు పెంచి ఇవ్వాలని కోరారు. హమాలీ కార్మికులకు నాలుగు సంవత్సరాలుగా కూలి రేట్లు పెంచకుండా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆరోపించారు. అనంతరం సివిల్ సప్లై డీఎం, సివిల్ సప్లై ఏఎస్ఓ కు వినతి పత్రాలు అందజేశారు.

# డిసెంబర్ లో పాత్రికేయులకు శిక్షణా తరగతులు

మనగళం, కర్నూలు సిటీ : పాత్రికేయులకు డిసెంబర్ చివరి వారంలో శిక్షణ తరగతుల తో పాటు క్రీడలు కూడా నిర్వహించబోతున్నట్లు ప్రెస్ క్లబ్ కర్నూల్ అధ్యక్షులు కొత్తూరు సత్యనారాయణ గుప్తా ఒక ప్రకటనలో తెలిపారు. కర్నూలు జిల్లాలోని నియోజకవర్గంలో ఉన్న పాత్రికేయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు ఆయన తెలిపారు. పత్రికా రంగంలో సాంకేతికంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా తీసుకోవలసిన జాగ్రత్తలు పై అవగాహన కల్పిస్తామని తెలిపారు. ఉత్సాహం ఉన్న పాత్రికేయులు తమ పేర్లను ఏ మీడియాలో ఉన్నారు, వివరాలను నవంబర్ 5వ తేదీలోగా 94402 28999 కు వాట్సప్ కు పంపించాలని అని తెలిపారు.

# మొంథా తుఫానుపై అప్రమత్తంగా ఉండాలి

**– ఉల్లి, మొక్కజొన్న, టమోటా కోతలు వాయిదా వేసుకోండి – జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మనగళం, నంద్యాల: మొంథా తుఫాను ప్రభావంతో వచ్చే మూడు రోజుల పాటు జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని నంద్యాల జిల్లా కలెక్టర్ జి రాజకుమారి సూచించారు. అవసరమైన భద్రతా చర్యలు చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాలులో తుఫాన్ ప్రభావ భద్రతా చర్యలపై జాయింట్ కలెక్టర్ కె. కార్తిక్, డీఆర్ఓ రామునాయక్ తో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ మొంథా తుఫాను కాకినాడ%-%విశాఖపట్నం మధ్య తీరం దాటుతుందని, దాని ప్రభావం రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు నంద్యాల జిల్లాపైనా ఉండే అవకాశముందన్నారు. తుఫాను ప్రభావం నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా ఉల్లి, మొక్కజొన్న, టమోటా రైతులు పంట కోతను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలని తెలిపారు. ఇప్పటికే జిల్లాలో సుమారు 30 శాతం మొక్కజొన్న కోత జరగగా, అధిక తేమ కారణంగా పంటలకు తక్కువ ధరలు పడే అవకాశం ఉందని, వ్యాపారులు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే పంటలను కొనుగోలు చేయాలని సూచించారు. రైతులకు పంట కోత వాయిదా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని వ్యవసాయ, ఉద్యాన అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరగడం లేదని, ముఖ్యంగా ఆత్మకూరు పట్టణంలో నిర్లక్ష్యం కొనసాగుతోందన్నారు. దీనిపై ప్రత్యేక దృష్టి సారించి పారిశుద్ధ్య పనులు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆమె మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని, అన్ని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో క్లోరినేషన్ తప్పనిసరిగా చేయాలని ఆమె సూచించారు. అదే విధంగా ఆర్ఓ ప్లాంట్లలో క్లోరినేషన్ నిర్వహించడమే కాకుండా ఫిల్టర్ మెంబ్రేన్లను శుభ్రపరచాలని, నాణ్యత ప్రమాణాలు పాటించని ప్లాంట్లను సీజ్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మట్టి మిద్దెల్లో నివసించే




ప్రజలకు నోటీసులు జారీ చేసి, సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు రెవెన్యూ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా కెనాల్స్, చెరువుల వద్ద గండి పడిన ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ఇసుక సంచులు వంటి అవసరమైన సామాగ్రిని సిద్ధంగా ఉంచుకోవాలని, అధిక వర్షపాతం నమోదైతే వెంటనే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఆధార్ అప్డేట్ స్పెషల్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు ఆధార్ వివరాలు సరిచేయని వారు తప్పనిసరిగా బయోమెట్రిక్, చిరునామా తదితర వివరాలను అప్డేట్ చేసుకోవాలని సూచించారు. దీని ద్వారా ఈ-కెవైసీ పూర్తి చేసి ప్రభుత్వ లబ్ధి పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు ఈ-క్రాప్ బుకింగ్ తప్పనిసరిగా పూర్తి చేయాలని, వర్షాల వల్ల నష్టపోయే పంటలపై ఈ-క్రాప్ నమోదు ఆధారంగా నష్టపరిహారం అంచనా వేయగలమని కలెక్టర్ వివరించారు. అదేవిధంగా విద్యార్థులకు జారీ చేసే అపార్ ఐడీలు కూడా ఈ క్యాంపుల్లో పొందేలా అవకాశం కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు.


# ఆదోని టూ టౌన్ సీఐపై చర్యలు తీసుకోవాలి



మనగళం, పత్తికొండ: ఆదోనిలో సీనియర్ న్యాయవాది వెంకటేష్ పై టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దురుసుగా ప్రవర్తించి అవమానించడం సరికాదని, తక్షణమే సీఐ పై చర్యలు తీసుకోవాలని పత్తికొండ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వై.మధు బాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పత్తికొండ పట్టణంలోని జూనియర్ సివిల్ కోర్ట్ ఎదుట పత్తికొండ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు నిరసన చేపట్టారు. అనంతరం న్యాయవాదులు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి జ్యోష్ణ దేవి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో న్యాయవాదులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం న్యాయవాదులకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. న్యాయవాదులకు రక్షణ చట్టం తీసుకురాని ఎడల న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పత్తికొండ బార్ సోసియేషన్ ట్రెజరర్ సూరజ్ నబీ, న్యాయవాదులు ఎల్లారెడ్డి, మైరాముడు, గోపాల్ రెడ్డి, చంద్రశేఖర్ నాయుడు, శ్రీనివాసరెడ్డి, హనుమంత రెడ్డి, సత్యనారాయణ, నాగేష్, కృష్ణయ్య, నారాయణస్వామి, నాగభూషణం రెడ్డి, దామోదరచారి, నరసింహులు, నెట్టేకల్లు, వెంకటేశ్వర్లు, మునయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు వాసుల అభిమానం మరువలేము

**– దర్శక, నిర్మాత శాంతికుమార్**



మనగళం, కర్నూలు సిటీ : తెలుగు సినీ పరిశ్రమ పట్ల కర్నూలు ప్రజలు చూపే అభిమానాన్ని మరువలేమని దర్శక,నిర్మాత శాంతికుమార్ అన్నారు. బ్రహ్మ ఆర్ట్స్ క్రియేషన్స్ పతాకంపై 3.2.1 అనే టైటిల్ తో నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ సందర్భంగా చిత్ర యూనిట్ కర్నూలుకు విచ్చేసింది. ఈ సందర్భంగా స్థానిక రవీంద్ర ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిత్ర దర్శకుడు, నిర్మాత శాంతికుమార్ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఎన్నో అందమైన లొకేషన్లు ఉన్నాయని, తాము నిర్మిస్తున్న చిత్ర కథకు అనుగుణంగా సినిమా చిత్రీకరణ జరుగుతోందని అన్నారు. తాము షూటింగ్ నిర్వహిస్తున్న ప్రతి చోటా ప్రజలు సహకరిస్తున్నారని, కర్నూలు ప్రజల అభిమానాన్ని మరువలేమని అన్నారు. సినిమా టైటిల్ గురించి వివరిస్తూ మూడు ముళ్ళు, రెండు మనసులు, ఒక్క జీవితం అనే జీవిత సత్యం ఆధారంగా 3.2.1 అనే టైటిల్ పెట్టామని చెప్పారు. ప్రేమ వివాహాలు, పెద్దలు కుదిర్చిన వివాహాల మధ్య రగులుతున్న భావోద్వేగాలను విశ్లేషిస్తూ హీరో, హీరోయిన్ల నడుమ ఏర్పడిన సంఘర్షణ ఎలా ఉంటుందో ఈ చిత్రంలో చూపామని శాంతి కుమార్ అన్నారు. తమ చిత్రంలోని కాలేజీ సీన్లు చిత్రీకరించడానికి రవీంద్ర ఇంజనీరింగ్ కాలేజీలో అనుమతినిచ్చిన కళాశాల చైర్మన్ మోహన్ కుమార్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని శాంతికుమార్ అన్నారు. ఏపీ తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ తో రిజిస్టర్ కాబడిన మొట్టమొదటి సినిమా తమదే కావడం తమకు గర్వంగా ఉందన్నారు. ఏపీ తెలుగు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బి.కె.కరణ్ మాట్లాడుతూ తెలంగాణ విడిపోయిన తరువాత ఆంధ్రప్రదేశ్ లో చిత్రపరిశ్రమ అభివృద్ధి కోసం తాము ప్రత్యేకంగా ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఏర్పాటు చేశామన్నారు. తమ సంస్థ చైర్మన్ , మాజీ రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ సహకారంతో ఏపీలో చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. ఈ ప్రాంతంలో నిర్మించే సినిమాలకు తాము అన్ని విధాల సహాయ,సహకారాలు అందిస్తామని ఆయన చెప్పారు. హీరో మోహిత్ మాట్లాడుతూ రాయలసీమలో సినిమా షూటింగ్ జరుపుకోవడం తమకు ఇదే మొదటిసారని, అన్ని ప్రాంతాల సంస్కృతులు కర్నూలులో ఉన్నాయని అన్నారు. హీరోయిన్ లావణ్య మాట్లాడుతూ కర్నూలు తమకు సొంత ప్రాంతంలా అనిపిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహ నిర్మాత రామానుజరెడ్డి, ఫిల్మ్ చాంబర్ పిఆర్వో నాగేశ్వరబాబు, చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు.

# టిడ్కో లబ్ధిదారులు నగదు చెల్లించాలి

మనగళం, కర్నూలు సిటీ : జగన్నాథ గట్టుపై ఉన్న ఎన్టీఆర్ కాలనీ టిడ్కో గృహాలకు సంబంధించి 206 మంది లబ్ధిదారులు తమ మిగిలిన డిడిని వారంలోపు చెల్లించి, ఇళ్ళను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సూచించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో అడ్మిన్‌తో సమావేశం నిర్వహించారు. లబ్ధిదారుల వద్దకు వెళ్ళి డిడి చెల్లించి, రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసుకునేలా అడ్మిన్లు చొరవ చూపాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్జీవి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, ఆర్ఓ జునైద్, టిడ్కో అధికారి పెంచలయ్య, మధు, తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం
28 - 10 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

ఉపాధ్యాయుల శిక్షణలో టెక్నాలజీ పాత్ర

విద్య అనేది సమాజ అభివృద్ధికి మూలస్తంభం. కానీ విద్యా వ్యవస్థ బలపడాలంటే దాని కేంద్రబిందువైన ఉపాధ్యాయుడు బలంగా ఉండాలి. గతంలో ఉపాధ్యాయుడు బ్లాక్‌బోర్డు, పుస్తకం, మరియు శ్రద్ధగల విద్యార్థులపై ఆధారపడి బోధించేవాడు. కానీ ఇప్పుడు కాలం మారింది. టెక్నాలజీ ప్రతి తరగతి గదిలోకి ప్రవేశించింది. ఈ పరిణామం మధ్యలో "ఉపాధ్యాయుల శిక్షణ" అనే అంశం అత్యంత కీలకమైంది. కొత్త సాంకేతిక పరిజ్ఞానం ఎలా ఉపయోగించాలో, ఎలా బోధనలో విలీనం చేయాలో తెలుసుకోవడం ఇప్పుడు ప్రతి ఉపాధ్యాయుడికి అవసరమైంది.

టెక్నాలజీ శిక్షణ అంటే కేవలం కంప్యూటర్ వాడటం నేర్చుకోవడమే కాదు. అది ఒక దృక్పథ మార్పు. ఒక ఉపాధ్యాయుడు టెక్నాలజీ ద్వారా విద్యార్థులతో ఎలా అనుసంధానం కావాలో, బోధనను ఎంత ఆసక్తికరంగా, అనుభవాత్మకంగా చేయాలో అర్థం చేసుకోవాలి. ఉదాహరణకు ౧ వీడియో పాఠాలు, వర్చువల్ ల్యాబ్‌లు, డిజిటల్ క్విజ్‌లు వంటి పద్ధతులు బోధనను మరింత జీవంతో నింపుతున్నాయి. అయితే ఇవన్నీ సమర్థవంతంగా వాడాలంటే ఉపాధ్యాయుడు సరైన శిక్షణ పొందాలి.

భారతదేశంలో ప్రభుత్వాలు, విద్యాసంస్థలు ఉపాధ్యాయుల శిక్షణలో టెక్నాలజీని ప్రాధాన్యతనిస్తున్నాయి.  వంటి ప్లాట్‌ఫారమ్‌లు ఈ దిశలో తీసుకున్న ముఖ్యమైన అడుగులు. వీటి ద్వారా ఉపాధ్యాయులు తమ సబ్జెక్ట్‌లో కొత్త పద్ధతులు నేర్చుకోవడమే కాకుండా దేశంలోని ఇతర ఉపాధ్యాయులతో అనుభవాలు పంచుకోవచ్చు. ఈ ప్లాట్‌ఫారమ్‌లు ఉపాధ్యాయుడిని నిరంతర అభ్యాసానికి ప్రోత్సహిస్తున్నాయి.

అయితే, అన్ని ప్రాంతాల్లో ఈ మార్పు సమానంగా జరగడం లేదు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ లభ్యత లేకపోవడం, అవసరమైన పరికరాలు అందుబాటులో లేకపోవడం ఒక పెద్ద అడ్డంకి. అనేక మంది ఉపాధ్యాయులు టెక్నాలజీ వాడటానికి వెనుకంజ వేస్తున్నారు. కొత్తదాన్ని భయపడటం, వయస్సు కారణంగా అభ్యాసానికి ఇష్టపడకపోవడం వంటి కారణాలు ఉన్నాయి. అందుకే టెక్నాలజీ శిక్షణ కార్యక్రమాలు మరింత స్నేహపూర్వకంగా, సులభంగా ఉండాలి. టెక్నాలజీ శిక్షణలో ప్రాక్టికల్ లెర్నింగ్‌కి ప్రాధాన్యత ఇవ్వాలి. ఉపాధ్యాయులు కేవలం సిద్ధాంతం వినడమే కాదు, స్వయంగా డిజిటల్ పాఠాలు తయారు చేయడం, ఆన్‌లైన్ క్లాసులు నిర్వహించడం, విద్యార్థుల పనిని ఆన్‌లైన్‌లో అంచనా వేయడం వంటి అనుభవాలు పొందాలి. ఈ విధంగా శిక్షణ ఇవ్వడం ద్వారా వారు నిజజీవిత బోధనలో ఆత్మవిశ్వాసంగా మారతారు.

టెక్నాలజీతో కూడిన శిక్షణలో సహకార బోధన కూడా ఒక కొత్త మార్గం తెరిచింది. ఉపాధ్యాయులు తమ పాఠశాలలకే పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యావేత్తలతో ఆలోచనలు పంచుకోవచ్చు. ఈ పద్ధతి ద్వారా కొత్త బోధనా వ్యూహాలు, క్రియాశీల పద్ధతులు పుట్టుకొస్తాయి. ఈ అనుసంధానం విద్యను ఒక ప్రపంచవ్యాప్త అనుభవంగా మార్చుతోంది. టెక్నాలజీ శిక్షణ వల్ల విద్యార్థులలో కూడా పరోక్ష ప్రభావం కనిపిస్తుంది. టెక్-సావీ ఉపాధ్యాయుడు బోధిస్తే విద్యార్థులు కూడా ఆత్మవిశ్వాసంతో కొత్త విషయాలు నేర్చుకుంటారు. క్లాస్‌రూమ్ బోధన, డిజిటల్ టూల్స్, ప్రాజెక్ట్ ఆధారిత లెర్నింగ్ కలిపి ఒక సమగ్ర అభ్యాస వాతావరణం ఏర్పడుతుంది. ఇది 21వ శతాబ్దపు విద్యా అవసరాలకు తగిన మార్గం. ఈ పద్ధతి ద్వారా కొత్త బోధనా వ్యూహాలు, క్రియాశీల పద్ధతులు పుట్టుకొస్తాయి. ఈ అనుసంధానం విద్యను ఒక ప్రపంచవ్యాప్త అనుభవంగా మార్చుతోంది. టెక్నాలజీ శిక్షణ వల్ల విద్యార్థులలో కూడా పరోక్ష ప్రభావం కనిపిస్తుంది. టెక్-సావీ ఉపాధ్యాయుడు బోధిస్తే విద్యార్థులు కూడా ఆత్మవిశ్వాసంతో కొత్త విషయాలు నేర్చుకుంటారు. క్లాస్‌రూమ్ బోధన, డిజిటల్ టూల్స్, ప్రాజెక్ట్ ఆధారిత లెర్నింగ్ కలిపి ఒక సమగ్ర అభ్యాస వాతావరణం ఏర్పడుతుంది. మొత్తానికి, ఉపాధ్యాయుల శిక్షణలో టెక్నాలజీ పాత్ర ఒక మార్గదర్శక దీపంలాంటిది. ఉపాధ్యాయుడు కేవలం జ్ఞానం బోధించే వ్యక్తి కాదు ఆయన ఒక శాశ్వత అభ్యాసకుడు. టెక్నాలజీ అతనికి నూతన ఆలోచనలకి, సృజనాత్మకతకి తలుపులు తెరుస్తుంది. అందుకే ప్రతి ప్రభుత్వం, ప్రతి విద్యా సంస్థ ఉపాధ్యాయుల టెక్నాలజీ శిక్షణను ఒక పెట్టుబడి లా చూడాలి. ఎందుకంటే శిక్షణ పొందిన ఉపాధ్యాయుడు సమాజ భవిష్యత్తును మార్చగల శక్తి కలవాడు.

అయితే, ఈ సాంకేతిక విప్లవంలో కొన్ని సవాళ్లు లేకపోలేదు. గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కొరత అంటే నిలకడ లేని ఇంటర్నెట్ సౌకర్యం, పాత కంప్యూటర్లు వంటి సమస్యలు ఉన్నాయి. ఈ అడ్డంకులను అధిగమించడానికి, ప్రభుత్వాలు మరియు విద్యాసంస్థలు డిజిటల్ మౌలిక వసతులను బలోపేతం చేయడం మరియు ఉపాధ్యాయులందరికీ సమాన అవకాశాలు కల్పించడం చాలా ముఖ్యం. టెక్నాలజీ పాత్ర కేవలం బోధనకే పరిమితం కాదు, ఉపాధ్యాయులు నిరంతర వృత్తిపరమైన అభివృద్ధిని పొందడానికి కూడా ఇది తోడ్పడుతుంది. ఆన్‌లైన్ కమ్యూనిటీలు మరియు పీర్-టు-పీర్ లెర్నింగ్ ద్వారా, ఉపాధ్యాయులు తమ సహచరులతో అనుభవాలను పంచుకోవచ్చు, కొత్త ఆలోచనలను చర్చించవచ్చు మరియు సమస్యలకు పరిష్కారాలను కనుగొనవచ్చు. ఇది ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ అప్‌డేట్‌గా ఉండటానికి సహాయపడుతుంది. మొత్తంమీద, ఉపాధ్యాయుల శిక్షణలో టెక్నాలజీ అనేది ఒక సాధనం మాత్రమే కాదు, విద్యా నాణ్యతను పెంచే ఒక ఉత్ప్రేరకం . ఉపాధ్యాయులు టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకోవడం నేర్చుకుంటే, వారు విద్యార్థులను భవిష్యత్తు సవాళ్లకు సిద్ధం చేయగల సమర్థవంతమైన పౌరులుగా తీర్చిదిద్దుతారు. కాబట్టి, టెక్నాలజీ ఆధారిత శిక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం అనేది నాణ్యమైన విద్యకు మరియు దేశ భవిష్యత్తుకు శుభసూచకం.

**- విశ్లేషణ : మునిగాల రాజు పాత్రికేయులు,**
**డిజైనర్ టెక్ గురు. 8897975262**

## ప్యాపిలి మండలంలోని పలు గ్రామాల్లో భారీ వర్షం



మన గళం ప్యాపిలి మండలంలోని పిఆర్ పల్లి గుడిపాడు చంద్రపల్లి సహా పలు గ్రామాల్లో ఈరోజు సోమవారం భారీ వర్షం కురిసింది. రెండు గంటలకు పైగా కురిసిన వానతో రహదారులు చెరువుల్లా మారాయి పలు ఇళ్లలోకి  వర్షపు నీరు చేరడంతో ప్రజలు చాలా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పొలాలు నీటితో నుండి పంటలు దెబ్బ తినే ప్రమాదం ఉందని అరటి, మొక్కజొన్న, రైతుల ఆందోళన వ్యక్తం చేశారు. మరో రెండు రోజులు భారీ వర్షాలు పడవచ్చని వాతావరణ శాఖ తెలిపింది.

## లీగల్ ఎయిడ్ ప్యానల్ లాయర్స్ విధులు పై రివ్యూ



మనగళం, కర్నూలు సిటీ : జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కమిటీ మెంబర్స్, మొదటి అదనపు జిల్లా జడ్జి పి. కమలాదేవి, , సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి బి. లీలా వెంకట శేషాద్రి,  మురళీ మనోహర్  సోమవారం కర్నూలు కోర్టు కాంపౌండ్ లోని న్యాయ సేవా సదన్ లో ప్యానల్ లాయర్స్  విధులు పై రివ్యూ మీటింగ్ నిర్వహించారు.  ఈ సందర్భంగా ప్యానల్ లాయర్స్ విధులు, చట్టపరమైన సలహాలు, కేసుల వివరాలు, పరిష్కారం తదితర అంశాలను వివరించారు. అలాగే కేసుల స్థితిగతులను తెలుసుకొని వాటిని ఏ విధంగా త్వరిత గతిన పరిష్కరించాలి అనే  విషయాలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో  డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్  శివరాం, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్  డిఫెన్స్ కౌన్సిల్ సులోచన  పాల్గొన్నారు.

# పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలి




మనగళం, కర్నూలు సిటీ : కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా మహాసభలలో తీర్మానించామని  సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి.అంజిబాబు తెలిపారు.  ఈనెల 25 26 తేదీలలో కర్నూలు నగరంలోకార్మిక కర్షక భవన్ నందు  నిర్వహించిన  సీఐటీయూ 13వ జిల్లా  మహాసభ వివరాలను కార్మిక కర్షక భవన్ లో సోమవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో  జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ, జిల్లా కోశాధికారి  గోపాల్, జిల్లా కార్యదర్శి  నరసింహులుతో కలిసి  వివరించారు.  జిల్లా మహాసభలో జిల్లా వ్యాప్తంగా వివిధ పట్టణాలు, మండలాలకు ప్రాతినిధ్యం వహిస్తూ 180 మందిమంది ప్రతినిధులు పాల్గొన్నారని చెప్పారు.  రాష్ట్ర, కేంద్రం నుండి సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఎం.ఏ గఫూర్,  సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు  హాజరై చర్చలను పర్యవేక్షించారన్నారు.  రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన 13గంటల పని విధానాన్ని వాపస్ తీసుకొని 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. రాత్రి షిఫ్టులో మహిళలను పని చేయించడాన్ని నిలుపుదల చేయాలని, పంచలింగాలలో రైల్వే వ్యాగన్ వర్క్ షాపు నిర్మాణాన్ని చేపట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు.  మెప్మా రంగంలో పనిచేస్తున్న ఆర్పీలపై రాజకీయ వేధింపులు ఆపాలని, భవన నిర్మాణ రంగ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలనన్నారు.  ఆటో కార్మికులలో అర్హులైన వారికి అందరికీ ఆర్థిక సహాయం అందించాలన్నారు. రవాణా రంగంలో  అత్యంత ప్రమాదకరమైన 2019 మోటార్ వెహికల్ యాక్ట్ ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.  ఈ మేరకు తీర్మానాలను మహాసభ ఆమోదించినట్లు తెలియజేశారు.  రాబోవు కాలంలో ఈ తీర్మానాలు అమలు కోసం పోరాటాలు కొనసాగించాలని మహాసభ నిర్ణయించినట్లు తెలియజేశారు.

సీఐటీయూ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

రాబోవు మూడు సంవత్సరాల కాలంలో సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగే పోరాటాలను నాయకత్వం వహించడానికి అవసరమైన నూతన నాయకత్వాన్ని మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలియజేశారు.  సీఐటీయూ నూతన జిల్లా అధ్యక్షులుగా పీఎస్ రాధాకృష్ణ,  ప్రధాన కార్యదర్శిగా ఎండీ అంజిబాబు,  జిల్లా ఉపాధ్యక్షులుగా డి గౌసే దేశాయ్, బి రామాంజనేయులు, పి నిర్మల, కె.పి నారాయణస్వామి, జె దివాకర్, నాగేశ్వరరావును ఎన్నుకున్నారు. అదేవిధంగా  జిల్లా కోశాధికారిగా ఎం గోపాల్, జిల్లా కార్యదర్శులుగా ఎం విజయ్, ఎస్ ఉమాదేవి, కె ప్రభాకర్, ఆర్ నరసింహులు, పి తిప్పన్న, కోటేశ్వరరావుతోపాటు  జిల్లా కమిటీ సభ్యులు,  జిల్లా కౌన్సిల్ సభ్యులను ఎన్నుకున్నట్లు  ఆయన వివరించారు.

## ప్రయాణికులకు వసతులు కల్పించాలి



మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు ఆర్టీసీ బస్టాండ్ లో ప్రయాణికులకు అనుగుణంగా వసతులు కల్పించాలని కోరుతూ డిపో మేనేజర్ సుధారాణికి ఐద్వా నాయకురాళ్లు  వినతి పత్ర%శీ% అందజేశారు.  మరుగుదొడ్లు అధ్వానంగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు.  ఉచిత బస్సు ప్రయాణం మూలంగా రద్దీ పెరిగిందని, అయితే బస్టాండ్ కనీస వసతులు కరువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉచిత బస్సుల సంఖ్య పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

## ధర్మకర్తమండలతో ఉచిత వృక్ష ప్రసాదం




మనగళం శ్రీశైలం : ధర్మప్రచారంలో భాగంగా దేవస్థానం ఉచిత వృక్ష ప్రసాదం కార్యక్రమాన్ని చేపట్టింది.  కార్తీక సోమవారం సందర్భంగా ఈ (27.10.2025) ఉదయం నుంచి ఈ వితరణ కార్యక్రమం నిర్వహించ బడుతోంది. ఈ వితరణలో భక్తులకు ఉసిరి, తులసి, బిల్వం మొదలైన దేవతా మొక్కలను అందజేయబబుతున్నాయి. ఈ కార్యక్రమానికై పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన శ్రీ పి. ఆదినారాయణరాజు శ్రీమతి నాగవల్లి దంపతులు 21 వేల మొక్కలను విరాళంగా అందజేశారు.  ఈ కార్యక్రమములో  దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీపోతుగుంట రమేష్‌నాయుడు దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు, దాతలు  పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

## సమస్యలను సత్వరమే పరిష్కరించండి



మనగళం, కర్నూలు సిటీ : ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదులను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, విషయాన్ని ఎప్పటికప్పుడు అర్జీదారుడికి తెలియజేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ ఆదేశించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయీస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ విభాగాలకు సంబంధించి 34 అర్జీలు రాగా, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.  ఎఫ్‌సిఐ కాలనీ 1 నందు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలని స్థానిక శివరంగ ప్రసాద్ విన్నవించారు. జొహరపురం స్మశాన వాటికలకు వెళ్ళే రహదారికి సిసి రోడ్డు మంజూరు చేయాలని మాజీ కార్పొరేటర్ తిమోజి విన్నవించారు.  కల్లూరు స్మశాన వాటికలో పిచ్చి మొక్కలు తొలగించాలని, వీధి దీపాలు మరమ్మత్తులు చేయాలని సీపీఐ  ప్రతినిధులు శ్రీనివాసులు, సుధాకర్ రెడ్డి తదితరులు కోరారు.  పెద్దపాడు రోడ్డులోని పవన్‌సాయి నగర్ -2 నందు సిసి రహదారి, డ్రైనేజీ కాలువలు నిర్మించాలని స్థానికులు నవీన్ కుమార్ కోరారు.  రాధా, రేణుక నగర్ నందు సిసి రోడ్డు నిర్మించాలని స్థానికులు స్రావన్ కుమార్, శంకర్, తదితరులు విన్నవించారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ ఆర్.జి.వి కృష్ణ, మేనేజర్ చిన్నరాముడు, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఆర్ఓలు జునైద్, స్వర్ణలత, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, పారిశుద్ధ్య పర్యవేక్షక అధికారి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక



## శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శించుకున్న రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి

మనగళం శ్రీశైలం : జ్యోతిర్లింగాల్లో ఒకటైన శ్రీ మల్లికార్జున స్వామి జ్యోతిర్లింగాన్ని మరియు అష్టాదశ శక్తిపీఠాలైన ఒకటి భ్రమరాంబ దేవి శక్తి పీఠము స్వామివారికి అత్యంత ప్రీతికరమైన కార్తీక మాసం మొదటి సోమవారం గౌరవనీయులు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ డోలా బాల వీరాంజనేయ స్వామి గారు వారి కుటుంబము తో కలసి సందర్శించడం జరిగినది స్వామి అమ్మవార్ల దర్శనం స్వామి అమ్మవార్ల కృప కటాక్షాన్ని పొందడం జరిగినది అనంతరం గౌరవనీయులు ఈవో శ్రీ శ్రీనివాసరావు గారి చేతుల మీదుగా శాలువాతో సత్కరించి స్వామి అమ్మవార్ల మూమెంట్ మరియు ప్రసాదాలు ఇచ్చి సత్కరించడం జరిగినది



## కార్తీక మొదటి సోమవారం నాడు భక్తులతో రద్దీ అయిన శ్రీశైలం



మనగళం శ్రీశైలం : కార్తీకమాసం మెదటి సోమవారం రోజు కావటముతో శ్రీశైలం కి భక్తులు భారీగా తరలి వచ్చారు శ్రీభ్రమరాంబా మల్లికార్జున స్వామిఅమ్మవార్ల దర్శనానికి భక్తులు పోటెత్తారు. కార్తీకమాసం పురస్కరించుకుని స్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు భక్త లు అధికసంఖ్యలో తరలివచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు మల్లన్న దర్శనానికి భారీగా తరలివచ్చారు. వేకువజాము నుంచి పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు కార్తీకదీపం వెలిగించి మల్లికార్జునస్వామివారి దర్శనానికి క్యూలైన్ వద్దకు చేరుకున్నారు. ఉచిత, శీఘ్ర, అతిశీఘ్ర దర్శన క్యూలైన్ల ద్వారా భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. కార్తీక మొదటి సోమవారం కావడంతో స్పర్శ దర్శనాలు బందు చేయడం జరిగినది విచ్చేసిన భక్తులందరికీ శీఘ్ర దర్శనం అతి శీఘ్రదర్శనాలు ఏర్పాటు చేయడం జరిగినది భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కంపార్ట్మెంట్ మరియు క్యూలైన్లలో పాలు మరియు బిస్కెట్లు ఇచ్చి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవడం జరిగినది.

# శ్రీశైలంలో కొనసాగుతున్న కార్తీకమాసోత్సవాలు

మనగళం శ్రీశైలం : కార్తీకమాసంలో మొదటి సోమవారమైన ఈ రోజు (27.10.2025) భక్తులు వేకువజాము నుండే అధిక సంఖ్యలో ఆలయాన్ని సందర్శిస్తున్నారు. అలాగే వేకువజాము నుంచే భక్తులు పాతాళ గంగలో పుణ్య స్నానాలా చరించుకుని శ్రీస్వామిఅమ్మ వార్ల దర్శనార్థమై ఆలయానికి చేరుకుంటున్నారు.

దర్శనం ఏర్పాట్లు : కార్తీకమాసంలో ప్రభుత్వసెలవుదినాలు, కార్తీక సోమవారాలు మరియు కార్తీకపౌర్ణమి రోజులలో భక్తులు అధిక సంఖ్యలో క్షేత్రానికి చేరుకోవడం జరుగుతోంది. భక్తులందరు సంతృప్తికరంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునేందుకు వీలుగా దర్శన ఏర్పాట్లు చేయడం జరిగింది.

దర్శనం ఏర్పాట్లు : వేకువజామున 3గంటలకు ఆలయ ద్వారాలు తెరచి ప్రాత:కాలసేవలను జరిపించిన అనంతరం వేకువ జామున గం.4.30ల నుంచి సాయంత్రంగం.4.00ల వరకు దర్శనాలను కొనసాగించాలన్నారు. అదేవిధంగా తిరిగి సాయంత్రం గం. 5.30ల నుంచి రాత్రి గం. 10.30ల వరకు దర్శనాలు కొనసాగుతాయి. అదేవిధంగా కార్తీకమాస రద్దీరోజులలో అనగా శని, ఆది, సోమవారాలు శుద్ధఏకాదశి, కార్తీక పూర్ణిమ మొదలైన రోజులు ( కార్తీకమాసములో మొత్తం 16 రోజులు) స్వామివారి స్పర్శదర్శనం పూర్తిగా నిలుపుదల చేయబడింది. అదేవిధంగా ఈ రద్దీరోజులలో సామూహిక ఆర్జిత అభిషేకాలను కూడా నిలుపుదల చేయడం జరిగినది.



సిబ్బందికి ప్రత్యేక విధులు : భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా సదుపాయాలను కల్పించేందుకై దేవస్థానం శాఖాధిపతులకు, పర్యవేక్షకులకు, ఇతర సిబ్బందికి ప్రత్యేక విధులు కేటాయించబడ్డాయి. దాదాపుగా కార్యాలయం సిబ్బంది అంతా కూడా ప్రత్యేక విధులను నిర్వర్తిస్తున్నారు.

క్యూలైన్లలో అల్పాహారం : కార్తీకమాసమంతా క్యూకాంప్లెక్స్‌లో వేచివుండే భక్తులకు నిరంతరం అల్పాహారం మరియు మంచినీరు అందజేయబడుతున్నాయి.

కార్తీకదీపోత్సవం : భక్తులు కార్తికదీపారాధన చేసుకునేందుకు వీలుగా ఆలయ ఉత్తర మాడవీధి మరియు గంగాధరమండపం వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది..

అన్నప్రసాద వితరణ : భక్తులకు అన్నదాన భవనములో ఉదయం 10.30 నుండి అన్నప్రసాదాల వితరణ చేయబడుతున్నాయి. అలాగే సాయంత్రం గం.



6.30ల నుంచి భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేయబడుతుంది.

లడ్డు ప్రసాదాలు : కార్తీకమాసంలో వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అవసరమైన సంఖ్యలో లడ్డు ప్రసాదాలు సిద్ధం చేయబడ్డాయి. మొత్తం 10 కౌంటర్ల ద్వారా ప్రసాదాలు అందజేయబడుతున్నాయి.

## మనోబంధు ఫౌండేషన్ పత్రిక ఆవిష్కరణ



మనగళం, నంద్యాల: సమాజ సేవా కార్యక్రమాలు ఎంతో గొప్పవైనవని ఇలాంటి మంచి కార్యక్రమాలకు ప్రభుత్వ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సునీల్ షెరాన్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ లు అన్నారు. సోమవారం జిల్లా ఎస్పి, జాయింట్ కలెక్టర్ కార్యాలయాల్లో మనోబంధు ఫౌండేషన్ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "సమాజ సేవా కార్యక్రమాలు ఎంతో గొప్పవైనవి. ఇలాంటి మంచి కార్యక్రమాలకు మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. నంద్యాల జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల మాట్లాడుతూ మనోబంధు ఫౌండేషన్ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా, అలాగే తెలంగాణ ప్రాంతంలో కూడా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీతో కలిసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ కోశాధికారి నాగేశ్వరరావు, మేనేజింగ్ కమిటీ సభ్యుడు ఉస్మాన్ భాష, మనోబంధు ఫౌండేషన్ రాయలసీమ రీజనల్ డైరెక్టర్ సమ్మిరెడ్డి కృష్ణారెడ్డి, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## నటరాజ డాన్స్ గ్రూప్ అకాడమీ కడప వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు

మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (26.10.2025) శ్రీ ఎస్. నటరాజ డాన్సు అకాడమీ, కడప వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో శ్రీగణనాథమ్, మూషికవాహన, శివశివ శంకరా, ఓం నమశ్శివాయా, ప్రణవాలయ, అఖిలాండేశ్వరి, ఓంకారరూపిణి, శంభో శివశంభో తదితర గీతాలకు శరణ్య, హేమవర్షిక, బాలయోగి, సిరినందన్, అనిత, హిమబిందు తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి






## శ్రీశైలం ఉత్తర ద్వారం శ్రీ ఉమామహేశ్వర దేవస్థానాన్ని దర్శించుకున్న

– శ్రీశైలం దేవస్థానం చైర్మన్ రమేష్ నాయుడు గారు





మనగళం శ్రీశైలం :శ్రీశైలం ఉత్తరద్వారంగా వెలసిన శ్రీను మహేశ్వర దేవస్థానాన్ని శ్రీశైలం చైర్మన్ రమేష్ నాయుడు గారితో పాటు శ్రీశైల పలక మండలి సభ్యులు సుధాకర్ రెడ్డి గారు . శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో స్వామివారికి, అమ్మ వారి దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది , ఉమామహేశ్వర దేవస్థానం చైర్మన్ బీరం మాధవ రెడ్డి గారు ప్రధాన అర్చకులు వీరయ్య గారు వారికి సాదర స్వాగతం పలికి శ్రీశైలం ఉత్తర ఉత్తర ద్వార%శీ% ఉమామహేశ్వర దేవస్థానం యొక్క ప్రాచుర్యాన్ని తెలియజేయడం జరిగింది. ఇక్కడ ప్రతినిత్యం జరిగే ముఖ్య అన్నదానం వివరాలు తెలియజేయడం జరిగింది . శ్రీశైలం వచ్చిపోయే భక్తులకు ప్రతినిత్యం వేలాదిమంది భక్తులకు నిత్యాన్నదనం సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని , శ్రీ ఉమామహేశ్వర దేవస్థానంలో శ్రీశైలం దేవస్థానంలో నిత్యం జరిగే పూజ విధానమే ఇక్కడ కూడా జరుగుతుందని ప్రధాన అర్చకులు వీరయ్య గారు దేవస్థానం చైర్మన్ గారికి వివరించడం జరిగింది. శ్రీశైలం ఉత్తర ద్వారం గా ఉన్న తో ప్రసిద్ధి చెందిన శ్రీ ఉమామహేశ్వర ఆలయ%శీ% అభివృద్ధికి సహకరించవలసిందిగా కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు . దేవాలయ సిబ్బంది పాల్గొని వారికి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## బస్సు ప్రమాద మృతులకు మానవతా అశ్రునివాళి

మనగళం, కర్నూలు సిటీ : కర్నూలు జిల్లా చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో మరణించిన మృతుల కుటుంబాలకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించింది. ఈ మేరకు ప్రమాదం జరిగిన ప్రదేశంలో మృతులకు బస్సు వద్ద కొవ్వొత్తులు వెలిగించి ఘన నివాళి సమర్పించారు. మానవత ఆపత్కర పరిస్థితిలో సహాయం అందించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని బస్సు దుర్ఘటనలో కూడా ఫ్రీజర్ బాక్స్ లు, శాంతిరథాలను ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపరిండెంట్ పిలుపు మేరకు సిద్ధంగా ఉంచడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో సంస్థ కన్వీనర్ మనోహర్ రెడ్డి,యాని ప్రతాప్, స్పందన సురేష్, ప్రతాప్, అపర్ణ, మంజుల, లక్ష్మిసాంబ, ఆర్ఎస్ డీఎస్ ఫౌండర్ విజయుడు పోలీసు లక్ష్మి, మాధవి లత, భవాని, సరోజ, సులోచనమ్మ, సరస్వతి, సరోజ తదితరులు పాల్గొన్నారు.



## యాగంటి స్వామిని దర్శించుకున్న కాటసాని

మనగళం, బనగానపల్లె : బనగానపల్లె మండల, యాగంటిలో వెలసిన యాగంటి ఉమామహేశ్వర స్వామిని సోమవారం వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి దర్శించుకున్నారు. స్వామివారికి కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.



## శివ స్వామి మాలను ధరించి శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

అక్టోబర్ 27 మనగళం శ్రీశైలం : శ్రీశైలం నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సోమవారం నాడు శివ స్వామి మాలను ధరించి శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ముందుగా ఆలయ రాజగోపాల్ వద్ద ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు వేద పండితులతో ఘనంగా స్వాగ తం పలికారు. అనంతరం ట్రస్ట్ బోర్డు మెంబర్లుతో కలిసి శ్రీ స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశీర్వచనం





మండపం వద్ద ఆశీర్వచనాలు స్వీకరించిన మంత్రికి శ్రీ స్వామి అమ్మవార్ల లడ్డు ప్రసాద్ జ్ఞాపకాలను కార్యనిర్వహణ అధికారి అందజేశారు.

## 10 తేదీ కర్నూలు నగరంలో జరిగే ఏఐఎస్ఎఫ్ బస్సు యాత్ర సదస్సును జయప్రదం చేయండి.

మన గళం కోడుమూరు: అఖిల భారత విద్యార్థి సమాఖ్య కోడుమూరు మండల సమితి ఆధ్వర్యంలో నగరంలో ఉన్న కాలేజ్ ఎదుట బస్సు యాత్ర వాల్ పోస్టర్లు విద్యార్థుల తో కలసి విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి బి.రంగస్వామి మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలోన రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్లు 6400 కోట్లు విడుదల చేయాలని పి.జీ. విద్యార్థులకి శాపంగా మారిన జీవో నెంబర్ 77ని రద్దు చేయాలని యూనివర్సిటీలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని రాష్ట్రంలో ఉన్న మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేసే విధానం పిపిపి విధానాన్ని రద్దు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలోన అక్టోబర్ 22 నుంచి సెప్టెంబర్ 12వ తేదీ వరకు ఇచ్చాపురం నుండి హిందూపురం వరకు జరుగుతున్నటువంటి ఏఐఎస్ఎఫ్ బస్సు యాత్ర అక్టోబర్ 9వ తేదీ సాయంత్రం కర్నూల్ నగరం చేరుకుంటుందని అందువలన అక్టోబర్ 10వ తేదీ కర్నూలు నగరంలో పెద్ద ఎత్తున విద్యార్థుల సదస్సు ఏర్పాటు చేయడం జరిగినదని కావున జిల్లా వ్యాప్తంగా పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల విద్యార్థులు ఈ సదస్సుకు హాజరై సదస్సును విజయవంతం చేయాలని రాష్ట్రంలో ఉన్నటువంటి కూటమి ప్రభుత్వం పేపర్ ప్రకటనలకు మాత్రమే పరిమితమై విద్య వ్యవస్థను పూర్తిగా నాశనం చేస్తా ఉందని వందల మంది విద్యార్థులు ఫీజు రియంబర్స్మెంట్ లు లేక వారి సర్టిఫికెట్లను కళాశాలలోనే ఉంచి ఎటు చదువుకోలేక చదువులను మధ్యలోనే ఆపివేస్తా ఉన్నారని దీనివల్ల పేద మధ్యతరగతి విద్యార్థుల చదువులు అర్ధాంతరంగా ఆగిపోతా ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం మాత్రం విడుదల చేస్తామని చెప్పేసి పేపర్ ప్రకటనలిచ్చి నెలలు గడుస్తా ఉన్న ఇప్పటిదాకా విడుదల చేయకపోవడం చాలా సిగ్గుచేటు



అయినటువంటి విషయమని అదేవిధంగా పేద మధ్య తరగతి విద్యార్థుల వైద్య విద్య చదువుల కోరిక, కోరికగానే మిగిలే విధంగా ఉన్నటువంటి ప్రభుత్వ కళాశాలలను కూడా ప్రైవేట్ కళాశాలలుగా ప్రైవేట్ పబ్లిక్ పార్ట్నర్షిప్ అనే పేరు తోటి ప్రైవేట్ వ్యక్తులకి అప్పజెప్పడంతో విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతా ఉందని ఇటువంటివి అనేకం చేస్తూ విద్యను ఏ మాత్రం పట్టించుకోకుండా ఉన్నటువంటి రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి వచ్చే విధంగా విద్యార్థులందరూ ఏకమై అదే విధంగా మెడికల్ విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యార్థులు పి.జీ. విద్యార్థులు ఏకమై రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని కావున అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ నిర్వహిస్తున్న సభ కు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొని సభ ను జయప్రదం చేయాలని కోరుతున్నట్లు వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ కోడుమూరు మండల కార్యదర్శి ఎస్. అల్తాఫ్ బాషా మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వినతులను నాణ్యతతో పరిష్కరించండి



**– జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

మనగళం, నంద్యాల: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) లో స్వీకరించిన వినతులను నాణ్యతతో ప్రజలు సంతృప్తి చెందే రీతిలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో కలెక్టర్ తోపాటు జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ డీఆర్ఓ రాము నాయక్, డిప్యూటీ కలెక్టర్లు, సంబంధిత జిల్లా అధికారులు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రతి అర్జీని క్షుణ్ణంగా చదివి, నాణ్యతతో నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గత రెండు వారాల్లో రీ ఓపెన్ అయిన దరఖాస్తులు 481 ఉన్నాయని... ప్రధానంగా రెవెన్యూ, సర్వే విభాగాల్లో అధికంగా ఉన్నాయన్నారు. తహసీల్దార్లు, ఆర్డిఓలు వెంటనే వాటిని పరిష్కరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంపై ఫీడ్బ్యాక్ స్వీకరణ 39 శాతం మాత్రమే ఉందని, 50 శాతానికి పెంచేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే గడువులోపు పరిష్కరించాల్సిన సమస్యలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి క్లియర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

న్యాయం చేయండి : తమ తండ్రి పేరు సర్వే నంబర్ 594లో రెండు ఎకరాల విస్తీర్ణంలో పొలం ఉందని, కొందరు తమ భూమిని ఆన్ లైన్ చేయించుకున్నారని ప్యాపిలి మండలం గుడిపాడు గ్రామానికి చెందిన పి. సుగణ వినతి పత్రం అందజేశారు. భూమని పరిశీలించి న్యాయం చేయాలని విన్నవించారు. పగిద్యాల మండలం వీరాపురం గ్రామానికి చెందిన ఎస్. నరసరావుకు చెందిన భూమిని నీలం సంజీవ రెడ్డి శ్రీశైలం ప్రాజెక్టు కోసం స్వాధీనం చేసుకున్నారని, అందుకు నష్టపరిహారం కింద ఉద్యోగావకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్‌కు అర్జీ సమర్పించారు. తనకు పి. చింతకుంటలో ఒక ఎకరా భూమి ఉందని, అయితే ఆన్లైన్‌లో 90 సెంట్ల భూమి మాత్రమే నమోదైందని ఆళ్లగడ్డ మండలం ఆర్. పాపంపల్లికి చెందిన బి. మోహన్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. భూమిని పరిశీలించి ఆన్లైన్‌లో చేర్చాలంటూ జిల్లా కలెక్టర్‌కు దరఖాస్తు అందజేశారు.

## డివిజన్ స్థాయి యి పాఠశాల విద్యార్థులకు క్రీడా పోటీలు ప్రారంభించిన ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ





మన గళండోన్ పట్టణం సమీపంలోని శ్రీ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో ఈ రోజు ఘనంగా డివిజన్ స్థాయి పాఠశాల విద్యార్థుల క్రీడల పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గౌరవనీయులు, డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా సుజాతమ్మ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తాయి. ప్రతి విద్యార్థి విద్యతో పాటు క్రీడల్లో కూడా ప్రతిభ కనబరచాలని తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి అని సుజాతమ్మ గారు తెలిపారు.

## మాల ఉద్యోగులు వర్గీకరణ రద్దు వరకు ఉద్యమం - మార్కాపుర్‌లో రాష్ట్ర స్థాయి ప్రతిపాదన, నవంబర్ 8 కు అన్ని జిల్లా నేతల సమావేశం








మార్కాపురంలో ప్రెస్ క్లబ్ లో జరిగినటువంటి మాల సంఘాలు మాన ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు సంఘ అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ బాబు మాట్లాడుతూ... దళితుల మీద దాడి జరిగితే ఏ ఒక్కరు కూడా స్పందించి వచ్చి పరామర్శించినటువంటి పరిస్థితి లేదు, ఇంకా దళితులు చంపితే ప్రభుత్వమే డబ్బులు ఇచ్చి ప్రోత్సహించడం దుర్మార్గం 2. దళితుల ఐక్యత దెబ్బతీసే వర్గీకరణ బిల్లుని గవర్నర్ చేత ఆమోదింపజేసి తగాదాలు పెట్టి తమాషాలు చూసేటువంటి చర్యల్ని ఖండిస్తున్నాం 3. ఎస్సీ జనాభా 20 శాతం రిజర్వేషన్ శాత పెంచాలి 4. ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ అమలు చేయాలి 4. దళిత క్రైస్తవులకు రిజర్వేషన్ అమలు చేయాలి 5. వర్గీకరణ ద్వారా మాలలు తీవ్రంగా నష్టపోతున్నారు 6. నవంబర్ 8వ తేదీన రాష్ట్రంలో అన్ని జిల్లాల మాల సంఘాల నాయకులతో భవిష్యత్తు కార్యాచరణ మీద సమావేశం జరుగుతుందని ఈ యొక్క కార్యక్రమంలో నాగయ్య మాట్లాడుతూ వర్గీకరణ వెనక్కి తీసుకునే వరకు మాలలో ఉద్యమం ఆపమని తెలిపారు. కలవకూరి అబ్రహం, మంచా సాయి, గొట్టిముక్కల యోహాన్, దాసరి సునీల్ కుమార్, దార్ల సురేష్ బాబు, జనుమాల సురేష్ బాబు దమ్ము బాబిలితదితరులు పాల్గొన్నారులి

## ఆకస్మికంగా వాహనాలు తనిఖీ : మోటర్ వేకల్ ఇన్స్పెక్టర్

**– రెండు బస్సులను సీజ్ చేసిన ఆదోని**
**– కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేసిన మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్**






ఆదోని, అక్టోబర్ 26 (మనగలం) : ప్రైవేట్ వాహనాల్లో సరైన భద్రతా చర్యలు, జాగ్రత్తలు పాటించక పోతే కఠిన చర్యలు తప్పవని ఆదోని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శిశిర దీప్తి అన్నారు. ఆదోని పట్టణంలో ఆర్టీవో కార్యాలయ అధికారులు ఆదివారం రాత్రి ఆకస్మికంగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను తనిఖీ చేశారు. ఇటీవల (శుక్రవారం)జరిగిన బస్సు దుర్ఘటన నేపథ్యంలో ప్రయాణికుల రక్షణ, భద్రతా ప్రమాణాలను పరిశీలించేందుకు ఈ తనిఖీ లను నిర్వహించినట్లు సమాచారం. ఆదోని వెహికల్ ఇన్స్పెక్టర్ శిశిర దీప్తి పర్యవేక్షణలో జరిగిన ఈ తనిఖీల్లో ప్రైవేట్ బస్సుల్లో ని భద్రతా ఏర్పాట్లను (సేఫ్టీ మెజర్స్) అధికారు లు నిశితంగా పరిశీలించారు. ఈ క్రమంలో అగ్నిమాపక యంత్రాలు (ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు), అత్యవసర నిష్క్రమణ ద్వారాలు (ఎమర్జెన్సీ డోర్స్), ప్రథమ చికిత్స కిట్ (ఫస్ట్ ఎయిడ్ కిట్)వంటి కీలకమైన భద్రతా వసతు లు లేని రెండు వాహనాలను గుర్తించారు. భద్రతా నిబంధనలను పాటించ నందుకు, అధికారులు కెఏ 20 ఏసి 4974, ఏఆర్ 11 ఏ 4999 నంబర్లు గల రెండు ప్రైవేటు బస్సు లను తక్షణమే సీజ్ చేశారు. ఈ సందర్భంగా వెహికల్ ఇన్స్పెక్టర్ శిశిర దీప్తి, సీజ్ అయిన వాహనాల యజమానులతో పాటు మిగిలిన ట్రావెల్స్ ఆపరేటర్లకు కూడా తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. "ప్రయాణీకుల భద్రత పట్ల మేము ఏమాత్రం నిర్లక్ష్యాన్ని సహించ బోమని, వాహనాల్లో సరైన భద్రతా చర్యలు, జాగ్రత్తలు పాటించని పక్షంలో భవిష్యత్తులో మరింత ఎక్కువ వాహనాలను సీజ్ చేయడం తో పాటు కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం" అని ఆమె తెలియ జేశారు.

## జలదిగ్బంధంలో తిరుమలానగర్: స్థానికులు, విద్యార్థులు అష్టకష్టాలు

ఆదోని, అక్టోబర్ 27 ( మనగలం ) : సోమవారం మధ్యాహ్నం ఆదోని పట్టణాన్ని ముంచెత్తిన భారీ వర్షానికి మండిగిరి పంచాయతీ పరిధిలోని తిరుమలానగర్ కాలనీ పూర్తిగా జలదిగ్బంధంలో చిక్కుకుంది. రోడ్లన్నీ చెరువులను తలపించాయి. సాయంత్రం కురిసిన ఏకధాటి వర్షానికి కాలనీలోని డ్రైనేజీలు, మురుగు కాలువలు ఉప్పొంగి ప్రవహించాయి. వర్షపు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో తిరుమలానగర్ జలమయమైంది. దీంతో కాలనీ వాసులు, వాహనదారులు, ముఖ్యంగా ఇంటికి చేరుకోవాల్సిన విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మోకాళ్ల లోతు నీటిలో ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడింది. ప్రతి ఏటా వర్షాకాలంలో ఇదే పరిస్థితి పునరావృతమవుతున్నా, అధికారులు శాశ్వత పరిష్కారం చూపడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచి, కాలనీని జలదిగ్బంధం నుంచి విముక్తి కల్పించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.



## కార్మికులకు పెండింగ్లో ఉన్న బకాయిలు వెంటనే చెల్లించాలి

ఆధోని పట్టణంలోని రాయలసీమ మిల్లు దగ్గర ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష చేశారు కార్మికులు, కార్మిక సంఘం నాయకులు. ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ.. ఆదోని పట్టణంలో వేలాది కార్మికులకు జీవనాధారమైన మూడు స్పిన్నింగ్ మిల్లులు మూతపడ్డాయి.దీని ఫలితంగా వీటిపై ఆధారపడ్డ వేలాది కార్మికులు వీధినపడ్డారు.కానీ చట్టబద్దంగా కార్మికులకు రావాల్సిన గ్రాచ్యూటీ,పి.ఎఫ్, పెన్షన్ చెల్లించడంలో యాజమాన్యం పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరించింది అన్నారు. అంతేకాకుండా రాయలసీమ మిల్లు గోడెన్స్ ను నెలకు 5 నుండి 6 లక్షలు బాడుగకు ఇస్తున్న కార్మికులకు ఇవ్వవలసిన బకాయిలు మాత్రం ఇవ్వడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు.ఇప్పటికే 150 నుండి 200 మంది కార్మికులకు పి.ఎఫ్. మరియు పెక్షన్ నేటికి ఇవ్వలేదు అన్నారు. మిల్లు మూతపడి 25 సం?రాలు అయినా కొంత మంది కార్మికులు అనారోగ్యం, వృద్ధాప్యంతో చనిపోయినా యాజమాన్యం ఏమాత్రం బకాయిలపై స్పందించలేదు అని ఆవేధం వ్యక్తం చేశారు. కార్మికులకు న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా రావాల్సిన పి.ఎఫ్. మరియు పెన్సన్ కొరకు కార్మిక శాఖ అధికార్లకు, పి.ఎఫ్ అధికార్లకు,ప్రజా ప్రతినిధులకు, యాజమాన్యానికి ఎన్నిసార్లు విన్నవించినా ఆందోళన నిరసనలు చేసిన ఎవరు పట్టించుకోకుండా తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నారు. దీక్షకు మద్దతుగా ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షులు రాజు,ఐఎఫ్టియు మండల నాయకులు సౌరప్ప, కుమార్, నారాయణ, మల్లి, ఖాదర్ రెడ్డి, మోషన్, పీడీఎస్ఓ నాయకులు, తిరమలేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.






# సభ్యుల ప్రమాణస్వీకారం






మనగళం శ్రీశైలం : ధర్మకర్తల మండలి సభ్యులుగా నియమితులైన శ్రీ సి. హెచ్. భరద్వాజశర్మ, శ్రీమతి జి. గంగమ్మ ఈ రోజు ( 27.10.2025) ప్రమాణ స్వీకారం చేశారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు వీరితో ప్రమాణం చేయించారు. చంద్రవతి కల్యాణమండపములో జరిగిన ఈ కార్యక్రమానికి స్థానిక గౌరవ శాసనసభ్యులు శ్రీ బుడ్డా రాజశేఖరరెడ్డి ముఖ్యతిథిగా విచ్చేశారు. దేవస్థాన ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడు, ధర్మకర్తల మండలి సభ్యులు శ్రీ ఎ. అనిల్‌కుమార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో నియామకం కాబడిన ఇద్దరు సభ్యులైన శ్రీ సి. హెచ్. భరద్వాజశర్మ మరియు శ్రీమతి జి. గంగమ్మ మరియు ప్రత్యేక ఆహ్వానితులు ఎ. శ్రీనివాసులు వారిని కార్యనిర్వహణాధికారి వారు ముందుగా స్వాగతించారు. అనంతరం సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. కార్యక్రమములో గౌరవ శాసనసభ్యులు శ్రీ బుడ్డా రాజశేఖరరెడ్డిగారు మాట్లాడుతూ అక్టోబరు 16న గౌరవ భారత ప్రధాన మంత్రివర్యుల క్షేత్ర పర్యటన ద్విగ్విజయం అయినందుకు ముందుగా అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయ సహాయ సహకారాలతో శ్రీశైలక్షేత్ర అభివృద్ధిలో నూతన ధర్మకర్తలమండలి కృషి చేయాలని, సామాన్య భక్తులకు వసతి, దర్శన సౌకర్యాలను విస్తృతస్థాయిలో అమలు చేయాలని అన్నారు. అలాగే నూతన ధర్మకర్తల మండలిలో చెంచు గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించడం హర్షించదగ్గ విషయమన్నారు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్‌కల్యాణ్, శ్రీశైలక్షేత్ర అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధను కనబరుస్తున్నారన్నారు. ప్రణాళికబద్ధంగా క్షేత్రాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. తరువాత ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ పోతుగుంట రమేష్‌నాయుడుగారు మాట్లాడుతూ అధికారుల సమన్వయంతో కార్తికమాసంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను చేయడం జరుగుతుందన్నారు. అక్టోబరు 31వ తేదీన జరిగే కృష్ణమ్మహారతి, నవంబరు 14న జరిగే కోటి దీపోత్సవం, నవంబరు 18వ తేదీన జరిగే తెప్పోత్సవం ఏర్పాట్లను కూడా పకడ్బందీగా చేయడం జరుగుతుందన్నారు. భక్తులకు మరిన్ని సౌకర్యాలను కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం కార్యనిర్వహణాధికారి శ్రీ యం.శ్రీనివాసరావుగారు మాట్లాడుతూ నూతన ధర్మకర్తల మండలి సహాయ సహకారాలతో, ప్రభుత్వాల ఆదేశాలకు అనుగుణంగా అమలు పరుస్తూ శ్రీశైలక్షేత్ర మరిన్ని అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందన్నారు. రోజురోజుకు పెరుగుతున్న భక్తులరద్దీకి అనుగుణంగా ఆయా ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. తరువాత ఈ ప్రమాణస్వీకారం చేసిన శ్రీ సి. హెచ్. భరద్వాజశర్మ, శ్రీమతి జి. గంగమ్మలు ప్రసంగించారు. ధర్మకర్తల మండలిలో అవకాశం రావడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. తమ శాయ శక్తులా దేవస్థానం అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమములో పలువురు దేవస్థాన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేద ప్రజలకు వైద్యాన్ని దూరం చేస్తున్న కూటమి ప్రభుత్వం



మనగళం, కర్నూలు సిటీ : కూటమి పాలకుల నిర్లక్ష్యం వల్ల పేద ప్రజలకు మెరుగైన వైద్యం దూరమైందని ఏఐవైఎఫ్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యశ్రీ పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో కర్నూల్ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు నాగరాజు అధ్యక్షత వహించగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు, నగర కార్యదర్శి బిసన్న మాట్లాడారు. కూటమి పాలకుల అసమర్థత నిర్లక్ష్యం వల్ల పేద మధ్యతరగతి ప్రజలకి ఆరోగ్య శ్రీ వైద్య సేవలు దూరమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 2700 కోట్లు ఆరోగ్యశ్రీ నిధులు పెండింగ్ లో ఉన్నాయని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ హాస్పిటల్స్ యాజమాన్యాలు అక్టోబర్ నెల 10వ తేదీ నుండి ఆరోగ్యశ్రీ వైద్య సేవలు నిలిపివేసినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పేదల ఆరోగ్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఎంత ఉందో అర్థం అయితుందని వారు విమర్శించారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర నాయకులు చంటి, కృష్ణ, రవి, శివ, అఖిల్, రాజ్ కుమార్, హుస్సేన్, రసూల్, ప్రభాకర్, సూర్య మధు, శీను, బాలకృష్ణ, నరేష్, శివుడు, రంగన్న, సుంకన్న, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు చట్టపరంగా న్యాయం చేస్తాం

**– కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**



మనగళం, కర్నూలు సిటీ : కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 135 ఫిర్యాదులు వచ్చాయని పోలీసులు తెలిపారు. కర్నూలులో వీఆర్ ఓ ఉద్యోగం ఇప్పిస్తామని గోనెగండ్లకు చెందిన విశ్వనాథ్ రూ. 4 లక్షలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు, స్టాంటన్ పురం కు చెందిన రాచపూడి మనోజ్ ఫిర్యాదు చేశారు. నంద్యాలలో అగ్రి కల్చర్ డిపార్ట్మెంట్ లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ఆకుల సురేంద్ర రూ. 3 లక్షల 10 వేలు తీసుకోని మోసం చేశాడని నందవరం మండలం, ముగతి గ్రామానికి చెందిన ఈడిగ భారతి ఫిర్యాదు చేశారు. డబ్బులు ఇవ్వలేదు, కానీ డబ్బులు ఇచ్చిన్నట్లు రూ. 30 లక్షల కు ఇంటిని మార్ట్ గేజ్ డీడ్ డాక్యుమెంట్లు తయారు చేసి మోసాలకు పాల్పడుతున్న వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, శరీన్ నగర్ కు చెందిన మరియమ్మ ఫిర్యాదు చేశారు. పొలంలోనికి రానివ్వకుండా దౌర్జన్యం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఎమ్మిగనూరు మండలం , గార్లదిన్నె గ్రామానికి చెందిన ఆనంద్ ఫిర్యాదు చేశారు. కెవి సుబ్బారెడ్డి కళాశాల, అశోక ఇంజనీరింగ్ కళాశాల కు ఎదురుగా రైల్వే ట్రాక్ అవతల కొందరు ఆకతాయిలు మా పొలంలో చెట్ల కింద మద్యం సేవించి తర్వాత మద్యం సేవించి ఖాళీ సీసాలను పడేస్తూ కూలీలను బెదిరిస్తున్నారని కల్లూరు మండలం, పెద్దటేకూరు గ్రామానికి చెందిన ఎర్రమల ఫిర్యాదు చేశారు. నా చిన్న కుమారుడు, కోడలు ఆస్తి గురించి గొడవలు పడి వృద్ధాప్యంలో నన్ను ఇబ్బందులకు గురి చేస్తున్నారని కర్నూల్ సంజీవగాంధీ నగర్ కు చెందిన రాములమ్మ ఫిర్యాదు చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సీఐ లు పాల్గొన్నారు.

# అర్జీదారులను పదే పదే తిప్పించుకోవద్దు

**– గడువు లోపు నాణ్యతతో సమస్యలను పరిష్కరించాలి**
**– జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : అర్జీ దారులను పదే పదే తిప్పించుకోవద్దని, గడువు లోపు నాణ్యతతో అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ కమర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి రోజు లాగిన్ ఓపెన్ చేసి, అర్జీకి సంబంధించిన అర్జీ దారుతో ఓపిగ్గా మాట్లాడి, వివరాలు తెలుసుకొని పరిష్కారం చూపాలని కలెక్టర్ ఆదేశించారు. అర్జీకి సంబంధించి సరైన విధంగా, అర్థమయ్యేలా పూర్తి వివరాలతో ఎండార్స్మెంట్ తయారుచేసి అర్జీదారునికి వాట్సప్ లో పంపించి, ఫోన్ చేసి చెప్పాలని సూచించారు. రీఓపెన్, గడువు దాటిన తర్వాత పరిష్కారం ఉండకూడదన్నారు. పరిష్కరించలేని సమస్యలయితే అర్జీదారునికి వివరించి చెప్పాలన్నారు. ఆడిట్ ప్రక్రియ వంద శాతం చేయాలని, సీఎం వో అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో డిఆర్ఓ వెంకట నారాయణమ్మ, హౌసింగ్ పీడి చిరంజీవి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు అనూరాధ, కొండయ్య, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సాంస్కృతిక కార్యక్రమాలు




మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (27.10.2025) శ్రీ ఎస్. నటరాజ డాన్సు అకాడమీ, కడప వారిచే సంప్రదాయ నృత్యప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ సంప్రదాయ నృత్యకార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో శ్రీ గణనాథమ్ మూషికవాహన, శివతాండవం, ఓం నమశ్శివాయ, శివశివశంకరా, శర్వాణి రుద్రాణి, అయిగిరినందిని తదితర గీతాలకు శరణ్య, హేమవర్ణిక, బాలయోగి, సిరినందన్, అనిత, హిమబిందు తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి. కార్తీకదీపోత్సవం పై ప్రవచన కార్యక్రమం కార్తికమాసం ధార్మిక కార్యక్రమాలలో భాగంగా ఈ రోజు (27.10.2025) కార్తీక మొదటి సోమవారం సందర్భంగా పుష్కరిణీ వద్ద కార్తీకదీపోత్సవంపై ప్రవచన కార్యక్రమాన్ని మరియు లక్షదీపోత్సవంపై ప్రత్యక్ష వ్యాఖ్యానం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రవచన కార్యక్రమంలో శ్రీ నోరి నారాయణమూర్తి, తెనాలి వారు కార్తీకదీపోత్సవంపై ప్రవచనాన్ని వినిపించనున్నారు.

# లక్షదీపోత్సవం - పుష్కరిణి హారతి

మనగళం శ్రీశైలం : కార్తిక మొదటి సోమవారం సందర్భంగా ఈ రోజు ( 27.10.2025) పుష్కరిణి వద్ద దేవస్థానం లక్షదీపోత్సం మరియు పుష్కరిణిహారతిని నిర్వహిస్తోంది. లోకకల్యాణం కోసం ఈ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

లక్షదీపోత్సవం

ఈ దీపోత్సవ కార్యక్రమంలో పుష్కరిణి ప్రాంగణమంతా కూడా దీపాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. పుష్కరిణి హారతి (దశవిధ హారతులు) ఈ రోజు సాయంత్రం ( 27.10.2025) గం. 6.30ల నుండి ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లకు మరియు పుష్కరిణికి దశవిధ హారతులు శాస్త్రోక్తంగా ఇవ్వబడుతాయి. కాగా ఈ కార్యక్రమానికి ముందుగా శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పుష్కరిణి వద్దకు వేంచేబు చేయించి విశేషంగా పూజాదికాలు జరిపించబడుతాయి. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్లకు, పుష్కరిణికి దశవిధ హారతులను ఇవ్వడం జరుగుతుంది. అనంతరం ఓంకారహారతి, నాగహారతి, త్రిశూలహారతి,నందిహారతి, సింహహారతి, సూర్యహారతి, చంద్రహారతి, కుంభహారతి, నక్షత్రహారతి, కర్పూరహారతి సమర్పించబడుతాయి.

దశహారతులు – దర్శనఫలం

1. ఓంకారహారతి :
పరబ్రహ్మ స్వరూపమైన బీజాక్షరమే ఓంకారం.
ఈ ఓంకారహారతిని దర్శించడం వలన కష్టాలన్నీ నివారించబడతాయి. సకల శుభాలు కలుగుతాయి.

2. నాగహారతి :
ఈ నాగహారతిని దర్శించడం వలన సర్పదోషాలు తొలగిపోతాయి. సంతానం కలుగుతుంది.

3. త్రిశూలహారతి :
ఈ త్రిశూలహారతిని దర్శించడం వలన అపమృత్యువు అంటే అకాలమరణం తొలగిపోతుంది. గ్రహదోషాలు నివారించబడతాయి.

4. నందిహారతి :
ఈ నందిహారతిని దర్శించడం వలన భయం, దుఃఖము ఉండవు. ఆనందం, ఉత్సాహం లభిస్తాయి.

5. సింహహారతి :
ఈ సింహహారతిని దర్శించడం వలన శత్రుబాధలు తొలగుతాయి. మనో ధైర్యం కలుగుతుంది.

6. సూర్య హారతి :
ఈ సూర్య హారతిని దర్శించడం వలన ఆరోగ్యం చేకూరుతుంది. దీర్ఘాయుష్షు లభిస్తుంది.

7. చంద్రహారతి :
ఈ చంద్రహారతి దర్శించడం వలన మనశ్శుద్ధి కలిగి, ఈర్ష్య, అసూయ ద్వేషాలు తొలగిపోతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది.



8. కుంభహారతి :
ఈ కుంభహారతిని దర్శించడం వలన కోరుకున్న కోరికలు నెరవేరుతాయి. సంపదలు కలుగుతాయి.

9. నక్షత్రహారతి :
ఈ నక్షత్రహారతిని దర్శించడం వలన జాతక దోషాలు తొలగిపోతాయి. చేపట్టిన పనులలో విజయం లభిస్తుంది.

10. కర్పూరహారతి :
ఈ కర్పూరహారతిని దర్శించడం వలన పాపాలన్నీ తొలగిపోతాయి. యజ్ఞఫలంతో పాటు అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయి.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310